


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 08-06-2023 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 221 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణకు కేబినెట్ ఆమోదం

**సచివాలయంలో ఏపీ కేబినెట్ సమావేశం ■ కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణకు ఆమోదం**

**కీలక అంశాలకు ఏపీ కేబినెట్ ఆమోదం**







అమరావతి, (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసింది. మొత్తం 63 అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రభుత్వ పెన్షన్ విధానంపై బిల్లును రూపొందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ గ్యారెంటీడ్ పెన్షన్ బిల్లు 2023 పేరుతో కొత్త పెన్షన్ విధానం అమలుకు కేబినెట్లో నిర్ణయించారు.

**ప్రభుత్వ ఉద్యోగులకు జీపీఎస్ అమలుపై ఆమోదం**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల కోసం ఏపీ ప్రభుత్వం కొత్త పింఛన్ విధానం తీసుకొస్తోంది. ఏపీ గ్యారెంటెడ్ పెన్షన్ స్కీం అమలుకు ఆమోదం తెలిపింది. సీపీఎస్ స్థానంలో జీపీఎస్ గ్యారెంటీ పెన్షన్ స్కీం బిల్లు ముసాయిదాను ఇవాళ కేబినెట్ భేటీలో ఆమోదించింది. ఉద్యోగుల భద్రత కోసం సీపీఎస్ స్థానంలో ఏపీ జీపీఎస్ బిల్లు తీసుకొచ్చినట్లు ప్రకటించింది. పాత ఫించను పథకానికి సమానండే ఉండేలా ఈ పథకాన్ని రూపకల్పన చేసింది ఏపీ ప్రభుత్వం. ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తరువాత వచ్చే 50 శాతం ఫించనకు తగ్గకుండా, డీఏ క్రమంగా పెరిగేలా కొత్త విధంగా కొత్త బిల్లును రూపొందించారు. గ్యారెంటెడ్ పెన్షన్ బిల్ 2023 పేరుతో బిల్లు ముసాయిదాను కేబినెట్ ఆమోదించింది. రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల(2014, జూన్ 2 నుంచి పని చేస్తున్నవాళ్లు) క్రమబద్దీకరణకు ఆమోదంతో పాటు సంక్షేమ పథకాలైన అమ్మ ఒడి పథకం, జగనన్న ఆణిముత్యాలు పథకంతో పాటు ఈ ఏడాది విద్యాకానుక పంపిణీకి, అలాగే పీఆర్‌సీ ఏర్పాటునకు, కొత్త డీఏ అమలునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు జగన్

తరువాయి 2లో..

# తెలుగు రాష్ట్రాల్లో 3 రోజులు ఉరుములు, మెరుపులతో వర్షాలు




హైదరాబాద్ (విజయభాను న్యూస్) : తెలంగాణలో రాగల 3 రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. నిన్న దక్షిణ ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆవర్తనం బుధవారం బలహీనపడిందని పేర్కొంది. రాగల 3 రోజులు రాష్ట్రంలో అక్కడక్కడ వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఇవాళ ఖమ్మం నల్గొండ, సూర్యపేట, కొత్తగూడెం జిల్లాల్లో.. రేపు, ఎల్లుండి అదిలాబాద్, కొమురం భీం, మంచిర్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**ఆంధ్రప్రదేశ్‌లోనూ మోస్తరు వర్షాలు..**

రానున్న 3 రోజులు ఆంధ్రప్రదేశ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటించింది. మరికొన్ని చోట్ల ఉరుములతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. ఉత్తర కోస్తా, యానాం, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయని తెలిపింది. గంటకు 30కి.మీ. నుంచి 40కి.మీ వేగంతో వేడి గాలులు వీచే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది.

## వైకాపా విధానాల వల్లే ఏపీలో విద్యారంగం నాశనం: చంద్రబాబు



అమరావతి, (విజయభాను న్యూస్) : వైకాపా ప్రభుత్వ విధానాల వల్ల ఏపీలో విద్యారంగం నాశనం అయిందని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో

యూనివర్సిటీల ర్యాంకింగ్ పడిపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు వర్సిటీలకు ర్యాంకులు కేటాయిస్తూ కేంద్ర ఉన్నత విద్యా శాఖ విడుదల చేసిన నివేదికను ప్రస్తావిస్తూ చంద్రబాబు ట్వీట్ చేశారు. “నాలుగేళ్లుగా ఏపీలో వర్సిటీల ర్యాంకింగ్ పడిపోతోంది. ఎన్‌ఐఆర్ఎఫ్ నివేదికను పరిశీలిస్తే ఆ విషయం స్పష్టంగా అర్థం అవుతోంది. 2019లో 29వ ర్యాంక్‌లో ఉన్న ఆంధ్ర యూనివర్సిటీ నేడు 76వ స్థానానికి పడిపోయింది. శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ కనీసం టాప్ 100లో కూడా స్థానం దక్కించుకోలేకపోయింది. యూనివర్సిటీల్లో అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయకపోవడం, వర్సిటీలను వైకాపా రాజకీయ, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు కేంద్రంగా మార్చడం వల్లనే ఈ దుస్థితి వచ్చింది” అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

## నాలుగు నెలల తర్వాత ప్రీతి హాస్టల్ గదిని తెరిచిన పోలీసులు



వరంగల్ : సీనియర్ విద్యార్థి ర్యాగింగ్ తాళలేక ఆత్మహత్య చేసుకున్న కాకతీయ మెడికల్ కళాశాల పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి హాస్టల్ గదిని పోలీసులు బుధవారం తెరిచారు. కేఎంసీ హాస్టల్‌లో దాదాపు 4నెలలుగా మూసి ఉన్న రూమ్ నెంబర్ 409ని.. కుటుంబసభ్యులు, అధికారుల సమక్షంలో పోలీసులు లాక్ ఓపెన్ చేశారు. ఆ సమయంలో ప్రీతి వస్తువుల్ని చూసి ఆమె తల్లిదండ్రులు బోరున విలపించారు. ప్రీతి లగేజీ ప్యాక్ చేసి అధికారులు కుటుంబసభ్యులకు అప్పగించారు. ప్రీతి హాస్టల్ గదిలో ఇంజెక్షన్లు, సూదులు, మెడికల్ కిట్స్ లభ్యమయ్యాయి. మరోవైపు ప్రీతి ఆత్మహత్య కేసులో వరంగల్ పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు.

# నవీ ముంబైలో శ్రీవారి ఆలయానికి భూమి పూజా



ముంబై: నవీ ముంబైలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఆలయానికి అర్చకులు భూమి పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే, రేమాండ్స్ అధినేత సింఘానియా, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈఓ ధర్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ.. తిరుమల తరహాలో నవీ ముంబాయిలో శ్రీవారి ఆలయాని నిర్మించడానికి టీటీడీ ముందుకు రావడాన్ని అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆలయ నిర్మాణంతో నవీ ముంబాయి ఆర్థికంగా ముందుకు వెళ్తుందని భావిస్తున్నామన్నారు. ఆలయానికి సమీపంలోని తీర ప్రాంతం నుంచి నిర్మిస్తున్న అతి పెద్ద బ్రిడ్జితో కోల్హాపూర్ లక్ష్మి అమ్మవారి ఆలయానికి అనుసంధానం చేస్తామని పేర్కొన్నారు.తిరుమల వెళ్ళి స్వామివారిని దర్శించుకోలేని భక్తులకు.. నవీ ముంబైలో నిర్మిస్తున్న ఆలయంలో స్వామివారిని దర్శించుకునే అదృష్టం లభిస్తుందన్నారు.

శ్రీవారి ఆలయ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం 10 ఏకరాల స్థలం కేటాయించిందని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయ తరహాలోనే నవీ ముంబైలో ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రెండేళ్లలో ఆలయ నిర్మాణంపూర్తి చేసి భక్తులకు దర్శనం కల్పిస్తామని చెప్పారు.

## సిసోదియాను ఎంతో మిస్ అవుతున్నా..:

**కన్నీరు పెట్టుకున్న కేజ్రీవాల్**

దిల్లీ: దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఉద్విగ్నభరితులయ్యారు. తన సహచరుడు, ఆప్ అగ్రనేత మనీశ్ సిసోదియా తలచుకొని కన్నీరుపెట్టుకున్నారు. దేశ రాజధాని నగరంలో కొత్త పాఠశాల భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఈ పరిణామం చోటుచేసుకుంది. బుధవారం బవానా ప్రాంతంలో కేజ్రీవాల్ బీఆర్ అంబేడ్కర్ స్కూల్ ఆఫ్ స్పెషల్ ఎక్సలెన్స్ కొత్త విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ‘ఈ సమయంలో మనీశ్‌ను ఎంతో మిస్ అవుతున్నా. ఆయన దీనిని మొదలుపెట్టారు. ప్రతి విద్యార్థి మెరుగైన విద్య పొందాలనేది ఆయన కల. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, మంచి విద్యను అందిస్తున్నందుకు ఆయన్ను జైలుపాలు చేశారు. విద్యారంగంలో దిల్లీ ప్రభుత్వం తీసుకువస్తోన్న విప్లవాత్మక మార్పులు ముగిసిపోవాలని వారు(భాజపా) కోరుకుంటున్నారు. కానీ మేం అలా జరగనివ్వం. తప్పుడు ఆరోపణలు చేసి, తప్పుడు కేసు పెట్టి.. అలాంటి మంచి వ్యక్తిని జైల్లోపెట్టారు. ఎంతోమంది దొంగలు రోడ్లపై స్వేచ్ఛగా తిరుగుతున్నారు. సిసోదియా విద్యారంగాన్ని మెరుగుపర్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోయుంటే.. ఆయన్ను జైల్లో పెట్టేవారు కాదు. ఆయన త్వరలోనే జైలు నుంచి బయటకువస్తారని నేను నమ్ముతున్నాను. ఆయన విడుదలయ్యేవరకు.. పిల్లలకు మంచి విద్యను అందించేందుకు రెట్టింపు కష్టపడాలి’ అని కేజ్రీవాల్ అన్నారు. ప్రభుత్వ మద్యం విధాన రూపకల్పన, అమలులో అవకతవకలు చోటుచేసుకున్న వ్యవహారంపై జరుపుతున్న దర్యాప్తులో భాగంగా ఈ ఏడాది ఫిబ్రవరి 26న సీబీఐ అధికారులు సిసోదియా ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు లో అరెస్టయి తిహాడ్ జైల్లో ఉన్న దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ నేత మనీశ్ సిసోదియా కు దిల్లీ హైకోర్టులో మరోసారి చుక్కెదురైంది. బెయిల్ ఇచ్చేందుకు సోమవారం కోర్టు నిరాకరించింది.

# ఈదురుగాలులకు కదిలిన గూడ్స్ రైలు బోగీలు.. ఆరుగురి మృతి

ఝాజ్‌పూర్: ఒడిశాలో మరో రైలు ప్రమాదం జరిగింది. ఇక్కడి ఝాజ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో ఓ విషాదకర ఘటన చోటుచేసుకుంది. గూడ్స్ రైలుకు చెందిన నిరూపయోగ బోగీ చక్రాల కింద నలిగి ఆరుగురు కార్మికులు మృతి చెందారు. రైల్వే స్టేషన్‌లో కొంతకాలంగా ఇంజిన్ లేని గూడ్స్ రైలు నిలిపి ఉంది. బుధవారం రైల్వే మరమ్మతులు చేయడానికి కార్మికులు రాగా.. ఒక్కసారిగా ఈదురుగాలులతో వర్షం పడింది. దీంతో గూడ్స్ బోగీ కింద రైల్వే కార్మికులు తలదాచుకున్నారు. ఆ సమయంలో భారీ ఈదురుగాలులకు బోగీలు కదలడంతో రైలు చక్రాల కింద నలిగి ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.

పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కటక్ ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు.



## గీతం దంత విద్యార్థులకు రిలయన్స్ ప్రతిభ పురస్కారం



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** జాతీయ స్థాయిలో అండర్ గ్రాడ్యుయేట్ విద్యను అభ్యసించే విద్యార్థులలో ప్రతిభ గల వారిని గుర్తించి ప్రముఖ కార్పోరేట్ సంస్థ రిలయన్స్ ఏటా అందిస్తున్న ప్రతిభ పురస్కారాలకు ఈ ఏడాది గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రికి చెందిన 9 మంది దంత వైద్య విద్యార్థినులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సీతారామరాజు తెలిపారు. రిలయన్స్ సంస్థ ఈ ప్రతిభ అవార్డుల ఎంపిక కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్ష ద్వారా దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన 5వేల మంది విద్యార్థులలో గీతం దంత విద్యార్థులు 9 మంది ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపిక కావడం విశేషం అన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఒకోక్కరికి రిలయన్స్ సంస్థ రూ.2 లక్షల రూపాయల నగదు బహుమతిని ప్రకటించిందన్నారు. గీతం దంత వైద్య కళాశాలలో బిడిఎస్ విద్యను అభ్యసిస్తున్న ఎ.శశికళ, ఎమ్.గుణపద్మప్రియ, జి.మేఘణ, కె.కీర్తన, ఎమ్.శ్రీలయ, నూరియా ఫిజా షేక్, పి.శ్రీజా, ఆర్.రామ వరలక్ష్మీ, కె.శ్రీవర్షిణి లు రిలయన్స్ ప్రతిభ పురస్కారాలకు ఎంపిక కావడం పట్ల గీతం అధ్యక్షుడు ఎమ్.భరత్, కార్యదర్శి ఎమ్.భరద్వాజ అభినందించారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు కేబినెట్ ఆమోదం

ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. కొత్త పీఆర్‌సీ(12వ) ఏర్పాటునకు ఆమోదం తెలిపింది. 2022, జనవరి 1వ తేదీ నుంచి ఉద్యోగులందరికీ ఏరియర్స్‌తో 2.73 శాతం డీఏ వర్తింపజేయనుంది. జిల్లా కేంద్రాల్లో పని చేసేవాళ్లకు 12 నుంచి 16 శాతానికి హెచ్‌ఆర్ఏను పెంచింది. కేబినెట్ ఇవాళ్టి భేటీలో.. 6,840 కొత్త పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది. ఇందులో పోలీస్ బెటాలియన్ ఖాళీలు 3,920 పోస్టులు ఉన్నాయి. అలాగే కొత్త మెడికల్ కాలేజీల్లో 2,118 సహా మరికొన్ని శాఖల్లో ఖాళీ పోస్టులు ఉన్నాయి. బీసీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో రెగ్యులర్ ఉద్యోగులకు ఆమోదం. కో-ఆపరేటివ్ సొసైటీల్లో సూపర్ న్యూమరీ పోస్టుకు ఆమోదం. కడప మానసిక వైద్య కళాశాలలో 116 పోస్టులకు కేబినెట్ ఆమోదం. సీతానగరం పీహెచ్‌సీ అప్‌గ్రేడ్‌కు 23 పోస్టులకు ఆమోదం. పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్.. డయాలసిస్ యూనిట్‌కు 41 మెడికల్ ఆఫీసర్లకు ఆమోదం తెలిపింది. 476 గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో నైట్ వాచ్‌మెన్ పోస్టులకు ఆమోదం. గ్రూప్-1, 2 పోస్టుల నియమకాలకు లైన్ క్లియర్ అయ్యింది. అగ్రికల్చర్ మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్‌లో డిప్యూటీ ఈఈ పోస్టును ఈఈగా అప్‌గ్రేడ్ చేశారు. చిత్తూరు డెయిరీ ప్లాంట్ కు 28 ఎకరాల భూమిని లీజు ప్రతిపాదనకు, ఏపీ పౌరసరఫరాల కార్పోరేషన్ ద్వారా రూ.5 వేల కోట్ల రుణ సేకరణ, గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో ఎంవోయూలు కుదుర్చుకున్న సంస్థలకు భూ కేటాయింపుకు.. గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ఎంవోయూలు చేసుకున్న పలు సంస్థలకు భూ కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## 10వ తరగతి వరకు ఉచిత బస్సు పాసు సౌకర్యం

శ్రీకాకుళం: జిల్లా ప్రజా రవాణా శాఖ (ఎపియస్ఆర్టీసీ) సామాజిక బాధ్యతగా విద్యార్థిని/విద్యార్థులకు వివిధ రకాల బస్సు పాసులు అందిస్తున్నట్లు జిల్లా ప్రజారవాణా అధికారి ఎ. విజయకుమార్ బుధవారం తెలిపారు. చదువుకునే పిల్లలు అందరికి 10వ తరగతి వరకు ఉచిత బస్సు పాసు సౌకర్యం ఉందని తెలిపారు. విద్యార్థులకు 12 సంవత్సరాలు నిండేవరకు పూర్తిగా ఉచితం. విద్యార్థినులకు 10వ తరగతి /18 సంవత్సరాలు నిండే వరకు పూర్తిగా ఉచితం. తమ నివాసం నుండి 20 కి. మీ పరిధి వరకు ఈ బస్పాస్ పొందవచ్చు. తమ ఫోటో, స్కూల్ యాజమాన్యం నుండి ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. ఐడెంటిటీ కార్డు జారీ నిమిత్తం రూ.50/-లు చెల్లించి ఉచిత బస్ పాస్ పొందవచ్చు.

రాయితీ పాస్..

చదువుకునే ప్రతి ఒక్కరూ రాయితీ బస్ పాస్ పొందటానికి అర్హులు. 1/3 వంతు చార్జి చెల్లించాలి. తమ నివాసం నుండి 50 కి. మీ పరిధి వరకు పాస్ పొందవచ్చు. ఒక ఫోటో, కాలేజీ యాజమాన్యం నుండి ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. నెల, మూడు నెలలు, సంవత్సరం కాల వ్యవధి పాసులు పొందవచ్చు. ఐడెంటిటీ కార్డు జారీ నిమిత్తం నెల పాసుకు 50, మూడు నెలలు, ఏడాదికి 100 రూపాయిలు చెల్లించి బస్ పాసులు పొందవచ్చు.

ఇతర వివరాలకు డిపో మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లను సంప్రదించాలని జిల్లా ప్రజా రవాణా అధికారి తెలిపారు.

# రైతుబజారులో ఏటిబిని ప్రారంభించిన జెసి

### గుడ్డ సంచులను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

### ప్లాస్టిక్ సంచులకు స్వస్తిపలికి పర్యావరణాన్ని పరిరక్షించాలి

### జిల్లా ప్రజలకు పిలుపునిచ్చిన జెసి ఎం.నవీన్



శ్రీకాకుళం : పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ సంచులను వీలైనంత వరకు తగ్గించి గుడ్డ సంచులను ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్ జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు.స్థానిక రైతుబజారు లో ఏటిబి మెషిన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆం.ప్ర.కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జెసి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి, సహాయ కలెక్టర్ రాఘవేంద్రమీనా మాట్లాడుతూ ప్రజల జీవనశైలిలో మార్పులు తెచ్చేందుకు అనేక కార్యక్రమాలు జిల్లాలో చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించేందుకు ఏటిబిని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు.ఈ మెషిన్ ద్వారా గుడ్డతో తయారుచేసిన 8 కేజీల సరుకులు పట్టే బ్యాగులను రూ.10/-లు చెల్లించి పొందవచ్చున్నారు. ఈ బ్యాగు ధర రూ.20/-లు అయినప్పటికీ కాలుష్య నియంత్రణ మండలి సబ్సిడీతో దీన్ని రూ.10/-లకే అందిస్తుందని జెసి వివరించారు. రైతుబజారుకు వచ్చే కొనుగోలు దారులకు ఇది ఎంతో సౌలభ్యంగా ఉంటుందని, రూ.10/-ల నోటు , రెండు రూ.5/-ల నాణేలు లేదా ఫోన్ పే ద్వారా ఈ సంచులు పొందేలా రూపకల్పన చేయడం జరిగిందన్నారు.ఈ సంచులను అపుడే కాకుండా మరలా వినియోగించుకునేందుకు వీలుంటుందని తెలిపారు. ఇటువంటి మెషీన్లను అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఏర్పాటుచేయాలని, సుమారు 15వరకు వీటిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జెసి ఆదేశించారు. ప్లాస్టిక్ కవర్లను వీలైనంత వరకు తగ్గించి గుడ్డ సంచులను అందరూ వినియోగించు కోవాలని, తద్వారా కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షించిన వారమవుతామని జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆం.ప్ర. కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్.శంకర్ నాయక్, సహాయ ఇంజినీర్ బి.కరుణశ్రీ, నగరపాలక సంస్థ కమీషనర్ చల్లా ఓబులేసు, అర్బన్ మెడికల్ ఆఫీసర్ డా.యు.వి. వెంకటరావు, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు కైలాస రావు, రైతుబజార్ ఎస్టేట్ అధికారి కె.రాజశేఖర్, సంఘ సేవకులు, సామాజిక కార్యకర్త డా.మంత్రి వెంకటస్వామి విక్రయ,కొనుగోలుదారులు తదితరులు పాల్గొన్నారు.

# బలసలరేవు వంతెన నిర్మాణంతో ప్రజా రవాణాకు మోక్షం

### 87 కోట్ల నిధులతో పనులు ప్రారంభం

### దశాబ్దాల నాటి ప్రజానికం చిరకాల వాంఛ త్వరలో సాకారం

### ఆముదాలవలస, సంతకవిటి మండలాల మధ్య రాకపోకలు సులభతరం

### పనులు పరిశీలించిన స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, : దశాబ్దాల కాలం నాటి చిరకాల వాంఛ అయిన బలసల రేవు వారధి నిర్మాణంతో ఆముదాలవలస, సంతకవిటి మండలాల మధ్య రాకపోకలు సులభతరం కానుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. బుధవారం సంతకవిటి మండలం నాగావళి నది పరివాహక సరిహద్దు గ్రామమైన వాల్తేరు వైపు జరుగుతున్న పరిశీలన కార్యక్రమంలో స్పీకర్ తమ్మినేని పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడాతూ ఆమదాలవలస మండలం ఇసుకల పేట, సంతకవిటి మండలం వాల్తేరు గ్రామాల మధ్య నాగవళి నదీ పరివాహక ప్రాంతంలో బలసలరేవు వారిధి నిర్మాణానికి పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.ఈ మేరకు 87 కోట్ల రూపాయల నిధులను 480 మీటర్ల పొడవుతో,12.5 మీటర్ల వెడల్పుతో రూ.40.22 కోట్లు అంచనాలతో వారధి నిర్మాణం జరగనుంది అన్నారు.వాల్తేరు వద్ద 770 మీటర్లు,ఇసుకలపేట వద్ద 920 మీటర్లు బ్రిడ్జ్ కు అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం 13.191 ఎకరాల భూ సేకరణకు అవసరమన్నారు. అత్యాధునిక పరికరాలతో వారధి నిర్మాణం పూర్తికానందున్నారు. బ్రిడ్జి నిర్మాణంకు తోడ్పాటు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బనసలరేవు వారధి నిర్మాణం కొన్ని తరాల నుండి ఈ ప్రాంత ప్రజానికం యొక్క చిరకాల వాంఛ అని తెలిపారు.తాను మంత్రిగా ఉన్న రోజుల్లో దీని నిర్మాణానికి చర్యలు చేపట్టినప్పటికీ, ఎన్నికల కోడ్ అప్పట్లో అమల్లోకి రావడంతో ప్రతిపాదన మరుగున పడిందన్నారు. అప్పటిలో దీని నిర్మాణానికి 10 కోట్లు అవసరం అయ్యాయన్నారు.మహాసంకల్పయాత్ర సందర్భంలో బలసలురేవు నిర్మాణానికి సీఎం అప్పట్లో హామీ ఇచ్చారన్నారు.గడిచిన ఎన్నికల ప్రచారానికి వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి,గౌరవ అధ్యక్షురాలు వైయస్ విజయమ్మ ఈ ప్రాంతానికి వచ్చిన విషయాని గుర్తు చేశారు.వంతెన లేక ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, పడుతున్న బాధలను విపులంగా సీఎం జగన్మోహన్ రెడ్డికి వివరించానన్నారు.వంతెన లేకపోవడం వలన విద్య, వైద్య,వ్యవసాయ పరంగా వందలాది మంది ప్రజానీకం ఎదుర్కొంటున్న ఇక్కట్లను గుర్తించారన్నారు.గత ఏడాది ఫిబ్రవరిలో రహదారులు భవనాల శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్మాణ వ్యయంపైన,మట్టి నమూనాల సేకరణ జరిగిందన్నారు పరిపాలనవారధి నిర్మాణం పూర్తయితే రైతుల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం లభిస్తుందని, భూముల ధరలకు డిమాండ్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయన్నారు.రోడ్ పక్కన వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమదాలవలస, శ్రీకాకుళం, పొందూరు, పాలకొండ, జి. సిగడం, సంతకవిటి మండలాల ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతారన్నారు... వేలాది మంది రైతులకు లబ్ది చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస,పొందూరు మరియు సంతకవిటి మండల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# 29, 30వ వార్డులలో పర్యటించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ బుధవారం నాలుగవ జోన్ లోని 29, 30వ వార్డుల పరిధిలోని జగదాంబ, మహారాణిపేట, పెంటవీధి, దండు బజారు, చందక వీధి, కోడి పందాల వీధి, వార్డు బాయ్స్ వీధి, రెల్లి వీధి తదితర ప్రాంతాలలో ఆయా కార్పొరేటర్లు ఊరకూటి నారాయణ రావు, కె అప్పల రత్నంతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా 29, 30వ వార్డులోని కాలువలు, రోడ్లుతో పాటు భూగర్భ మురుగు నీటి కాలువలు పురాతనమైనందున, అవి శిధిలావస్థలో ఉన్నందున మురుగునీరు సరిగా పోవడం లేదని వాటిని పునర్నిర్మించాలని, అలాగే చెత్త తరలించే వాహనం సరిగా రావడం లేదని, సైంట్ జోసఫ్ స్కూల్ వద్ద ఉన్న 40 అడుగుల రోడ్డును 60 అడుగుల రోడ్డుగా మార్పు చేయాలని, రెల్లి వీధిలో రోడ్డు వెడల్పు చేయాలని ఆయా కార్పొరేటర్లు కమిషనర్ దృష్టికి తీసుకురాగా, సభ్యులు తెలిపిన సమస్యలపై స్పందిస్తూ వార్డులోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామని సభ్యులకు తెలుపుతూ, కొన్ని ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే రాత్రి వేళల్లో పారిశుధ్య పనులు సరిగా నిర్వహించడం లేదని, అధికారులు పారిశుధ్య పనులపై దృష్టి సారించి పర్యవేక్షించాలన్నారు. జగదాంబలోని, మహారాణి పేట ఫుడ్ కోర్ట్ సందులో ఆక్రమణలను తొలగించాలని, వార్డులలో చెత్త అధికంగా పడుతుందని చెత్త అధికంగా పడే ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతంలో డస్ట్ బిన్నులు ఏర్పాటు చేయాలని, పెంట వీధిలో స్థానికులతో మాట్లాడుతూ చెత్త తరలించే వాహనం ప్రతి రోజూ వస్తుందా, తడి-పొడి చెత్త ఏ విధంగా వేరు చేసి ఏ ఏ రంగు డబ్బాలో ఇస్తున్నారని ఆరా తీశారు. 30వ వార్డులోని కోడి పందాలు, వీధిలో ప్రధాన కాలువలు, పూడికలు వలన మురుగు నీరు సరిగా పోవడం లేదని వెంటనే పూడికలు తొలగించాలని అధికారులను ఆదేశించారు.



# చదువు సంపద ద్వారా
# అసమానతలు పోతాయి

పౌర హక్కుల దినోత్సవం లో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ వెల్లడి




అనకాపల్లి జిల్లా (మాకవరపాలెం) : చదువు ద్వారా సంపద తద్వారా సమాజం లోని అసమానతలను రూపుమాపవచ్చునని మండల పరిషత్ అధ్యక్షులు రుత్తల సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం విజిలెన్స్ ఎండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు యమ్ అప్పల రాజు అధ్యక్షతన బూరుగుపాలెం ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని పోడు వ్యవసాయ దారులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మురుగు కాలువల విషయమై అధికారులకు గ్రామస్తులు మొర పెట్టుకున్నారు.

తాసిల్దార్ ప్రసాదరావు మాట్లాడుతూ సమాజంలో సమున్నత స్థానం కొరకు చదువుపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ నుండి ఎస్ఏ రహమాన్, స్థానిక ఆర్ఐ వీఆర్వో వాలంటీర్లు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా లోగో ఆవిష్కరణ




ములగాడ (విజయభాను న్యూస్) : విశాఖ పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా లోగో ఆవిష్కరణ శనివారం సమన్వయ కర్త ఆడారి ఆనంద్ ఆఫీస్ లో జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన వెస్ట్ సోషల్ మీడియా సమావేశంలో ఆడారి ఆనంద్ మాట్లాడుతూ ప్రజలకు ముఖ్యమంత్రి జగనన్న చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రతి ఇంటికి చేరవేయాలని సోషల్ మీడియా వారియర్లకు దశా దిశా నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి, విశాఖ డిస్ట్రిక్ట్ కో కన్వీనర్ గోపిరాజు వంకగ, పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్లు మడక శ్రీనివాసరావు, కో కన్వీనర్లు స్పందన బాబురావు సంపత్ కుమార్, కిరణ్ రెడ్డి, వార్డు కన్వీనర్లు హాజరయ్యారు.

## బీసీ సెల్ అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం అభినందనీయం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్ సేవా దృక్పథంతో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు అభినందనీయమని టి టీ డీ చైర్మన్ వై వీ సుబ్బారెడ్డి అన్నారు. మన్యాల శ్రీనివాస్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత స్వర్గ రథం ఏర్పాటు చేయడం ప్రశంసిం చదగినదని అన్నారు. ఈ సేవా కార్యక్రమం కి సంబందించి జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు , దక్షిణ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ , ప్రభుత్వ అతిథి గృహం లో వై వి సుబ్బారెడ్డి మన్యాల శ్రీనివాస్ చేస్తున్న కార్యక్రమం కోసం వివరించారు, స్వర్గరథం విషయం ఆయనకు తెలియజేయగానే సుబ్బారెడ్డి మన్యాల శ్రీనివాస్ సేవా గుణాన్ని అభినందించారు...తన సొంత ఖర్చుతో ప్రజా సేవకై ఇంతటి మహత్తరమైన కార్యక్రమం చేపట్టడం వలన ప్రజలకు మరింత చేరువ అవుతారని.., వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ లో తను చేస్తున్న సేవా కార్యక్రమాలు అన్నింటిని కూడా బుజం తట్టి అభినం దించారు... రాబోయే రోజుల్లో పార్టీ కై మరింత కష్టపడాలని..., పార్టీ నుండి పెద్దల సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటుంది అని సుబ్బారెడ్డి భరోసా ఇచ్చారు అనంతరం ఈ కార్యక్రమం తాలూకా ఫోటో ఆవిష్కరణ కార్యక్రమాన్ని వై వి సుబ్బారెడ్డి పంచకర్ల రమేష్ బాబు దక్షిణ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి , మాజీ శాసనసభ్యులు రెహమాన్ లు పాల్గొన్నారు.

## జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో యువతకు కెరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

విశాఖపట్నం :సాంకేతిక విద్య అభ్యసిస్తున్న యువత, ఇంగ్లీషు, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ అంశాలపై అవగాహన కల్పించుకుని వున్నత అవకాశాలు ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో పొందాలని, అందుకు ప్రస్తుతం అనేక అవకాశాలు ఉన్నాయని జిల్లా ఉపాధి కల్పనాధికారి, జిల్లా యువజన సర్వీసుల శాఖ ముఖ్య నిర్వహణాధికారి సి. హెచ్. సుబ్బిరెడ్డి అన్నారు. ప్రభుత్వ పాత ఐ టి ఐ , కప్పరాడ వద్ద జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రామానికి అధ్యక్షత వహిస్తూ నైపుణ్యం గల మానవ వనరుల కొరత ఉందని, అయితే సాంకేతిక విద్యలైన ఐ టి ఐ, పాలిటెక్నిక్ అభ్యసించిన వారికి ఎటువంటి ఢోకా లేదన్నారు.

# రోణంకి గోపాలకృష్ణకు అభినందనలు



గాజువాక (విజయభాను న్యూస్ ): అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు (మండలం) కిముడుపల్లి గ్రామ పంచాయతీ ప్రజల కల నెరవేర్చి బదిలీ పై వెళ్లి పోయినా రొణంకి గోపాల కృష్ణకు కిముడుపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు, ఉద్యోగులు,యువత అందరూ కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. గతంలో రొడ్డు కోసం చాలా మంది అధికారులు కు ఫిర్యాదు చేసినా ఎవరూ కూడా పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. కిముడుపల్లి గ్రామం లో బదిలీ పై వెళ్ళి పొయిన ఐటిడిఎ పిఓ రొణంకి గోపాల కృష్ణ గ్రామం ముడు సార్లు సందర్శించి గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి,ఎంద్రిక్ పర్వతం అభివృద్ధిచేసి,తారు రొడ్డు మంజూరు చేశారు. దశాబ్దాల కల ఇప్పుడు నెరవేర్చారాని పంచాయతీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. పెద్ద కొడపల్లి నుండి కిముడుపల్లి వరకు తారు రోడ్డు పనులు ప్రారంభించి ముడు నెలల లో రొడ్డు పనులు పూర్తి చేసారని గుర్తు చేశారు. రోడ్డు కొసం కృషి చెసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిషనల్ డైరెక్టర్ సర్వే సెటిల్ మెంట్స్ శాఖ కమిషనర్ రొణంకి గోపాల కృష్ణకు రొడ్డు కోసం ఉద్యమం చేసినవారికి కొడా సింహాద్రి,కొడా వరహానంధం,గండేరు నిరీక్షణ రావు,బొడ్డ చెట్టి వంశీ,వాలటార్ సిసాలి సత్యనారాయణ, గ్రామ పంచాయతీ ఉద్యోగులు ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## నేడు శశి క్యాంపస్ లో ఐఐటీ, నీట్ విద్యపై అవగాహన సదస్సు

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : జీ వి ఎం సీ భీమిలీ జోన్ రెండవ వార్డ్ సంగివలస లో ఉన్న శశి క్యాంపస్ లో 7,8,9,10, 10 ప్లస్ విద్యార్థులకు నేడు అనగా ఆదివారం విద్యార్థినీ,విద్యార్థులు కొరకు ఐఐటీ,నీట్ విద్యపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాల్ కృష్ణ తెలిపారు. ఈ సదస్సులో అనుభవజ్ఞులైన అధ్యాపకులుచే విద్యార్థినీ,విద్యార్థులు కు వారియొక్క తల్లితండ్రులుకు ఐఐటీ,జెఈఈ, నీట్ ల పై సందేహా లను నివృత్తి చేస్తారనీ చెప్పారు. అందువల్ల ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని శశి విద్యా సంస్థలు వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేకా క్రాంతి సుధ తెలిపారు. వివరాలు కై కళాశాల లో ఉన్న 9705925599, 9705635599 నంబర్లు సంప్రదించాలనీ అన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని జనసేన పార్టీ కోసం ఆరా తీసిన నాగబాబు

భీమునిపట్నం., విజయబాను న్యూస్ : జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు భీమిలి నియోజకవర్గం నాయకులతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీ గురించి ఆరా తీసారనీ 2వ వార్డు జనసేన పార్టీ నాయకులు నీలాపు శంకర్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా పార్టీ అభివృద్ధి కోసం జనసేన నాయకులు కష్టపడి పనిచేయాలని అన్నారని నీలాపు శంకర్ రెడ్డి చెప్పారు.

# జగనన్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో విశేష స్పందన

అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజల్లో విశేష స్పందన లభించిందని ఎలమంచిలి ఎమ్ఎల్ఎ యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబురాజు) అన్నారు . శనివారం అచ్యుతాపురం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగన్ విజయోత్సవ కార్యక్రమంలో స్థానిక విలేఖర్లతో మాట్లాడారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కుల, మత వివక్ష చూపకుండా జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎక్కువ శాతం ప్రజలందరికీ లబ్ధి చేకూరిందన్నారు . జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలుపై సచివాలయం కన్వీనర్లు, గృహసారదులు, వాలంటీర్లకు ప్రజల్లో విశిష్ఠ స్పందనతో పాటు లబ్ది దారులు సంతృప్తి వ్యక్తం చేసారన్నారు. ఈ సర్వేతో ప్రజల్లో వైసిపి ప్రభుత్వంపై, జగనన్న పాలనపై నమ్మకం పెరిగిందని కన్నబాబు రాజు అన్నారు. యలమంచిలి నియోజకవర్గంలో సుమారు 880 వేల గడపలకు 70 వేల గడపల ప్రజల నుండి జగనన్నే మా భవిష్యత్తు అంటూ మిస్డ్ కాల్స్ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికీ వారి అంగీకారంతోనే మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటించామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మెన్ యు. సుకుమార వర్మ (తేజ), ఎమ్పిపి కోన సంద్య లచ్చన్నాయుడు, జెడ్పిటిసి లాలం రాంబాబు, కో-జెడ్పిటిసి నర్మాల కుమార్, మండల కన్వీనర్ దేశంశెట్టి శంకర రావు, మాజీ ఎమ్పిపి పడిశల శ్రీను , సర్పంచ్లు కూంద్రపు విమలా నాయుడు , సియ్యాద్రి బుజ్జి , లాలం వాణివాసు, కూంద్రపు సత్యారావు , పిన్నమరాజు వాసు , ఎమ్పిటిసి లాలం శ్రీను , శనివాడ జువ్వల నాయుడు , రావి నాగలక్ష్మి శోభనబాబు , తోట వెంకటేశ్, గంగూలి శ్రీను, నాలుగు మండలాల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యపానంతో కలిగే దుష్ఫలితాల పై అవగాహన



రాజాం (విజయభాను న్యూస్) : జి ఎమ్ అర్ ఐ టి రాజాం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మునకలవలస గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్. ఎస్. ఎస్. ప్రత్యేక సేవా శిబిరము లో భాగంగా శనివారం గ్రామంలో ఉచిత స్త్రీల వైద్య శిబిరం, మెగా వైద్య శిబిరం, పొగాకు వాడకం, మద్యపానం వలన కలిగే దుష్ఫలితాల పై అవగాహనా కార్యక్రమం లు నిర్వహించారు. రాగోలు జెమ్స్ ఆసుపత్రి వారి సౌజన్యముతో నిర్వహించిన ఈ శిబిరాలను గ్రామ సర్పంచి వావిలపల్లి చంద్రశేఖర్రావు ప్రారంభించారు. ఈ శిబిరం లో సుమారు 160 మంది గ్రామ ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను పరీక్ష చేయించుకుని వైద్య సేవలు పొందారు. అవసరమ్మెన వారికి ఉచితంగా మందులు పంపిణీచేశారు. స్త్రీల కొరకు యేర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని గ్రామంలోని స్త్రీలు సద్వినియోగము చేసుకున్నారు. కార్యక్రమంలో డా. ప్రశాంతి, డా. హరీష్ లు తమవైద్యసేవలు అందించారు. అనంతరం పొగాకు వాడకం, మద్యపానం వలన కలిగే దుష్ఫలితాల పై అవగాహనా కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు.

ప్రజలందరూ ఇటువంటి దురాలవాట్లకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె.వి. ఎస్. ప్రసాద్ఆ, 50 మంది ఎన్. ఎస్. ఎస్. వలుంటేర్లు, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్య కుమార్, జిల్లా యువజన నాయకులు కడగల నాగరాజు, జెమ్స్ ఆసుపత్రి ప్రతినిధులు అబ్రహం, జె శంకర రావు, ఆశా వర్కర్లు, సచివాలయ సీక్రెతరీ సుధీర్ బాబు, స్రవంతి లక్ష్మి, గ్రామ ప్రజలు, గ్రామ యువత, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా

ఎస్పీ దీపిక ఎం.పాటిల్



భోగాపురం : భోగాపురంలో వచ్చేనెల 3న జరగనున్న విమానాశ్రయ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రానున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ దీపిక ఎం.పాటిల్ చెప్పారు. బందోబస్తు నిర్వహణపై పోలీసు కార్యా లయంలో అధికారులు, సిబ్బందితో ఆమె సమీక్షించారు. జాతీయ రహదారికి దగ్గరలోనే హెలీప్యాడ్, సభాస్థలం ఉన్నందున వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ పరిశీలనకు, పార్కింగ్ స్థలాల వద్ద ఉండేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని, అధికారులను నియమించాలని చెప్పారు. వీరందరినీ ఉన్నతస్థాయి అధికారి పర్యవేక్షిస్తారని చెప్పారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా ఉంచాలని కోరారు. కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపిక ఎం.పాటిల్, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సభా స్థలాన్ని పరిశీలించారు. ప్రత్యేక గ్యాలరీకి వచ్చే ప్రతి ఒక్కరికీ గుర్తింపు పాసులు తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు.

# అనధికారికంగా గ్రావెల్ తవ్వుతున్న బడాబాబులు

- అంత అనాదికారమే..! - ఇష్టాను సారంగా గ్రావెల్ తవ్వకాలు..!
- రెచ్చిపోతున్నా గ్రావెల్ మట్టి మాపియా..? - నిబంధనలు ప్రకారం తవ్వుతున్నారా..?




అనంతగిరి విజయభాను న్యూస్, : అయ్యా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ అనంతగిరి మండలం లో ఆటవీ శాఖ పని తీరు, మండలంలో భీంపోలు పంచా యతీ గుమ్మకోట పంచాయతీల లో ఘోరంగా,ఉంది అంత అనదికారమే, గ్రావెల్ మట్టి మాఫియా ఇష్టాను సారంగా గ్రావెల్ మట్టి తవ్వకాలు, తవ్వి తరలిద్దాం ఎవరాపుతారో చూద్దాం అంటున్నా గ్రావెల్ మట్టి మాపియా దారులు, గుమ్మకోట పంచాయతీ భీమవరం రెవిన్యూ లో ప్రభుత్వ భూమిలో పలు చోట్ల గ్రావెల్ మట్టి తవ్వకాలు జోరుగా ఉషారుగా జరుగు తున్నాయి, భీం పోలు పంచాయతీలో ప్రభుత్వ భూమిలో కొండ గుట్టను పిండి చేస్తున్నారు, ప్రతి ప్రవేట్ భూ యజమానులు వెంచర్ వేయడం ప్రభుత్వ భూములు నుండి గ్రావెల్ మట్టి తవ్వి రోడ్లు వేస్తున్నారు,దీనికి పర్యావరణ అనుమతులు, పర్యావరణ అటవీ శాఖ నుంచి, రెవిన్యూ శాఖ నుంచి వెంచర్ పేరుతో జిల్లా అధికారులు కాని మండల అధికారులు కాని అనుమతులు జారిచేసారా, ఎన్ని హేక్టర్ ల విస్తీర్ణంలో ఘనపు మీటర్లు గ్రావెల్ తవ్వాకాలుకు జరపాలని ఉత్తర్వులు అధికారులు ఇచ్చారా, కాలుష్య నియంత్రణ అనుమతులు తీసుకోని ఉన్నారా, మండలం లో పలు చోట్ల లారీలు, ట్రాక్టర్ లు, గ్రావెల్ మట్టి తరలి పోతుంది, పంచాయతీ అధికారులు మొదలు కొని మండల అధికారులు చూసి చూడనట్లు ఉండటం వెనుక రహస్యం ఏమిటి,ప్రభుత్వ భూములు ల్లో నుంచి ఇష్టాను సారంగా తవ్వ కాలు జరపడం జరుగుతుంది, కొంతమంది రైతులు భూములు ల్లో నుంచి రైతుల కు మాయ మాటలు చెప్పి మట్టి గ్రావెల్ తవ్వేస్తున్నారు.

అధికారులు కు తెలిసిన గ్రావెల్ తవ్వకాలు ఆపలేని పరిస్థితి ఉందని సామాన్య ప్రజలు మాట్లాడుతున్నారు. గ్రావెల్ తవ్వకాలు నీటి పారుదల శాఖ, రెవిన్యూ శాఖ, ఆటవీ శాఖ, అధికారులు సంయుక్తంగా పరిశీలించి స్థానిక గ్రామ పంచాయతీ అనుమతులు తో, మట్టి గ్రావెల్ తవ్వకాలు జరపాలి ఈ అనుమతులు పట్టించు కోకుండా గ్రావెల్ మాపియా చెలరేగి పోతుంది.

ఈగ్రావెల్ మాఫియాను అరికట్టాలి, దీనిపై ప్రభుత్వ అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు,



# విజయభాను

## సంపాదకీయం

### కేరళ బాటలో నడవాలి

రికార్డులకెక్కింది. ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ పాలనలో...విద్య, ఆరోగ్యం, మానవాభివృద్ధి, లింగ సమానత్వం, సామాజిక అభివృద్ధి, పర్యావరణం... ఇలా అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలిచిన ఆ రాష్ట్రం డిజిటల్ రంగాన్ని సామాన్యుడికి అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా వడివడిగా అడుగులు వేయడం శ్లాఘనీయం. పేద, గొప్ప తారతమ్యాలు లేకుండా అందరికీ హైస్పీడ్ ఇంటర్నెట్ అందించాలనే లక్ష్యంతో కె-ఫోన్ (కేరళ ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్) ప్రాజెక్టును ఆ రాష్ట్ర సి.ఎం పినరయి విజయన్ తాజాగా ప్రారంభించారు. రోజురోజుకూ ఇంటర్నెట్ ధరలను పెంచేస్తూ, సామాన్యుడిని పీల్చిపిప్పి చేసి లాభాలను దండుకుంటున్న కార్పొరేట్, ప్రైవేట్ కేబుల్ నెట్‌వర్క్‌లు, సర్వీస్ ప్రొవైడర్లకు ప్రత్యామ్నాయంగా కేరళ ప్రభుత్వం కె-ఫోన్ ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతోపాటు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 20 లక్షలకుపైగా కుటుంబాలకు ఉచితంగా, మిగిలిన వారికి సబ్సిడీ రేట్లకు హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడంతోపాటు అవసరమైన డిజిటల్ సాధనాలతో, అవకాశాలతో వారికి సాధికారత కల్పించడమే ఈ బృహత్తర ప్రాజెక్టు లక్ష్యం.

కంప్యూటర్ లిటరసీ, డిజిటల్ డివైడ్ వంటి మాటలు ఎక్కువగా వింటున్నాం. ఎటువంటి అసమానతలు లేకుండా అందరికీ అందుబాటులో ముఖ్యంగా సామాన్యులకు అంతర్జాలాన్ని అందుబాటులోకి తేవడం బహుప్రశంసనీయం. ఐ.టి రంగంలో ప్రపంచం శరవేగంగా దూసుకెళ్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో 20 లక్షల బిపిఎల్ కుటుంబాలను ఆ పోటీలోకి తీసుకొచ్చేందుకు లెఫ్ట్ డెమొక్రటిక్ ప్రభుత్వం శ్రీకారం చుట్టడం ముదావహం. ఇప్పటికే 17,412 ప్రభుత్వ కార్యాలయాలకు, 2,105 నివాసాలకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించారు. రెండు వేల బహిరంగ ప్రదేశాల్లో ఉచిత వైఫై సదుపాయం కూడా అందిస్తుంది. 30 వేల కిలోమీటర్ల ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా ఇది సాధ్యమైంది.

సమగ్ర సామాజిక ప్రగతికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం 2017లో ప్రారంభించిన ప్రాజెక్టు వాస్తవరూపం దాల్చుతోంది. భారీ వరదలు, కోవిడ్ విజృంభణ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడానికి ఆటంకం కలిగించినప్పటికీ, ప్రాజెక్ట్‌ను అమలులోకి తీసుకురావడం 'నూతన కేరళ ఆవిర్భావం' దిశగా ప్రభుత్వ సంకల్పాన్ని చూపుతుంది. యూనివర్సల్ ఇంటర్నెట్ కనెక్టివిటీ నాలెడ్జ్ ఎకానమీ వృద్ధికి తోడ్పడుతుంది. కె-ఫోన్ ప్రాజెక్టు మారుమూల గ్రామాల్లో సైతం స్టార్టప్‌లు, ఇతర చిన్న పరిశ్రమలను ప్రేరేపించే పథకం, తద్వారా ఉపాధి అవకాశాలు వెల్లువెత్తించాలనేది ప్రభుత్వ సంకల్పం. ఆన్‌లైన్‌లో ఇప్పటికే ఉన్న ఎనిమిది వందల ప్రభుత్వ సర్వీసులను కె-ఫోన్‌తో అనుసంధానమై ఒకే సైట్ ద్వారా యాక్సెస్ చేయవచ్చు.

కె-ఫోన్ ఇప్పటికే ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించింది, అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడేలా, కార్పొరేట్ ఆధిపత్య టెలికాం రంగానికి ఓ ప్రత్యామ్నాయం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోలేక ఏ ఒక్కరూ వెనకడుగు వేయకూడదన్నదే ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ నిర్ణయం. ప్రజల కనీస అవసరాలైన ఆహారం, దుస్తులు, నివాసం, జీవిత ప్రగతికి ప్రాథమిక అవసరంగా మారిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి వాటిపై శ్రద్ధ వహించే ప్రభుత్వం వాస్తవంగా మారింది.

ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో ప్రభుత్వరంగంలో హైస్పీడ్ బ్రాడ్ బాండ్ నెట్‌వర్క్‌లు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో సేవలందించడంలో వెనుకబాటు ఉంది. కేరళ ప్రభుత్వం మాదిరిగా బిపిఎల్ కుటుంబాలన్నింటికీ ఉచితంగా కనెక్షన్లు అందించే ప్రణాళికేదీ ఈ ప్రభుత్వాల వద్ద లేదు. అన్నింటా ఐ.టి రంగం విస్తరిస్తున్న ఈ తరుణంలో కార్పొరేట్, ప్రైవేట్ దోపిడీ నుంచి సామాన్యుడికి ఊరట కలిగించే ప్రణాళికలను చేపట్టడం బాధ్యతగా మిగిలిన ప్రభుత్వాలు కూడా తీసుకుని, కేరళ బాటలో నడవాలి.

# రాయలసీమ కష్టాలు చూశా.. కన్నీళ్లు తుడుస్తా: నారా లోకేశ్

కడప: యువగళం పాదయాత్రలో భాగంగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కడపలో 'మిషన్ రాయలసీమ' పేరుతో రాయలసీమ సమస్యలపై చర్చా వేదిక నిర్వహించారు. ప్రొఫెసర్ రాజేశ్ చర్చా వేదికలో వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. 'సీమ కష్టాలు చూశా.. సీమ కన్నీళ్లు తుడుస్తా'నని ప్రకటించారు. రాయలసీమలో తెదేపాకు తక్కువ సీట్లు వచ్చినా తక్కువగా చూడలేదన్న లోకేశ్.. మొత్తం రాయలసీమను అభివృద్ధి చేసే లక్ష్యంతో ఉన్నామని స్పష్టం చేశారు. రాయలసీమకు పరిశ్రమలు తీసుకొచ్చిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. తెదేపా అధికారంలో ఉన్నప్పుడు వైకాపా నేతలు అభివృద్ధిని అడ్డుకున్నారని విమర్శించారు. వైకాపాకు ఇచ్చినన్ని సీట్లు తెదేపాకు ఇస్తే.. చెప్పింది చేసి చూపిస్తామన్నారు.

పరిశ్రమలకు పెద్దపీట..

సీమ జిల్లాలను ఆటో మొబైల్, ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తాం. దగ్గర్లో ఉన్న బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్లను వినియోగించుకొని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం. పెద్ద ఎత్తున ఆటో మొబైల్, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు తీసుకొచ్చి స్థానికంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. రాయలసీమలో ఉన్న మైనింగ్ పరిశ్రమను మరింత ప్రోత్సహిస్తాం. మైనింగ్‌లో కేవలం మెటీరియల్ ఉత్పత్తి మాత్రమే కాకుండా ఫైనల్ ప్రొడక్ట్ తయారీ వరకు వాల్యూ చైన్ మొత్తం రాష్ట్రంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. మైనింగ్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా స్కిల్డ్ పనులు కూడా మన రాష్ట్రం వాళ్లే చేసే విధంగా నైపుణ్య శిక్షణ ఇస్తాం. సిమెంట్, బిల్డింగ్ మెటీరియల్స్ తయారు చేసే కంపెనీలను పెద్ద ఎత్తున రాష్ట్రానికి తీసుకొస్తాం.

రైతులకు హామీలు..

రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. సీమ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం. మామిడి, బొప్పాయి, దానిమ్మ, చీని, అరటి తదితర పంటలు వేసేందుకు ప్రోత్సహిస్తాం. 90శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్, వివిధ ఉద్యాన పంటలకు రీసెర్చ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. దేశానికి, అంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తులు ఎగుమతి చేయడం, కొత్త రకాల మొక్కలు తయారు చేసే విధంగా రీసెర్చ్ సెంటర్లు పనిచేస్తాయి. టొమాటో వాల్యూ చైన్ ఏర్పాటు చేసి.. పెట్టుబడి తగ్గించి, గిట్టుబాటు ధర కల్పించడం, వ్యవసాయానికి వినియోగించే యంత్రాలు, పరికరాలు ఏపీలోనే తయారు చేసి తక్కువ ధరకే సబ్సిడీలో రైతులకు అందిస్తాం.

సీడ్ హబ్‌గా ఏపీని మార్చడం ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం. పాత బీమా పథకాన్ని అమలు చేస్తాం. రైతు బజార్ల సంఖ్య పెంచుతాం. ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు వేసే విషయంలో ప్రభుత్వం నుంచి సలహాలు అందిస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్, పల్పింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం. కౌలు రైతులను గుర్తించి భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా సాయం అందిస్తాం" అని నారా లోకేశ్ ప్రకటించారు.

స్పోర్ట్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా రాయలసీమ

"వాటర్ గ్రిడ్ ద్వారా సీమలోని ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందిస్తాం. పాడి రైతులను ఆదుకోవడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తాం. పశువుల కొనుగోలు నుంచి మేత, మందుల వరకు రాయితీ అందజేస్తాం. గొర్రెలు, మేకల పెంపకానికి ప్రత్యేక సాయం ఇస్తాం. ఉచితంగా గొర్రెలు, మేకల పంపిణీ కార్యక్రమం చేపడుతాం. పశువుల మేత కోసం బంజరు భూములు కేటాయిస్తాం. ఫార్మ్ ఏర్పాటుకు రాయితీ రుణాలు అందజేస్తాం. స్పోర్ట్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా రాయలసీమను తీర్చిదిద్దుతాం. అంతర్జాతీయ పోటీలకు క్రీడాకారులను పంపడమే లక్ష్యంగా రాయలసీమలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. అన్ని రకాల క్రీడలకు స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఫెసిలిటీలు, స్టేడియాలు ఏర్పాటు చేస్తాం" అని లోకేశ్ హామీ ఇచ్చారు.

# ఏపీ కేబినెట్ నిర్ణయాలు ఇవే : మంత్రి చెల్లుబోయిన

సచివాలయం: ఏపీలో 6,840 కొత్త పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపినట్టు మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ స్పష్టం చేశారు. అలాగే, నర్సాపురం ఫిషరీస్ కాలేజ్ అండ్ యూనివర్సిటీకి 140 పోస్టులకు, 476 గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో నైట్ వాచ్‌మెన్ పోస్టులకు 10,117 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌కు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఇక, సీపీఎస్ విధానం రద్దు చేసి జీపీఎస్‌కు ఆమోదం తెలిపినట్టు వెల్లడించారు.

కాగా, మంత్రి చెల్లుబోయిన సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు జీపీఎస్ ఉభయ ప్రయోజనకరం. హెచ్‌ఆర్‌ఏను 12 శాతం నుంచి 16శాతానికి పెంచాం. కొత్త మెడికల్ కాలేజీల్లో 2,118 సహా మరికొన్ని శాఖల్లో పోస్టులు, సీతానగరం పీహెచ్‌సీ అప్‌గ్రేడ్‌కు 23 పోస్టులకు కేబినెట్ ఆమోదం. ప్రతీ మండలంలో 2 జూనియర్ కాలేజీలకు ఆమోదం. కడప మానసిక వైద్యశాలలో 116 పోస్టులకు కేబినెట్ ఆమోదం. 3వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపునకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. కో-ఆపరేటివ్ సొసైటీల్లో సూపర్ న్యూమరీ పోస్టుకు ఆమోదం. చిత్తూరు డెయిరీకి 28.35 ఎకరాల భూమికి 99 ఏళ్లకు లీజుకు నిర్ణయం. విశాఖ మానసిక వైద్యశాలలో 11 పోస్టుల మంజూరు. ఇక, ఒడిశా మృతులకు కేబినెట్ సంతాపం తెలిపినట్టు వెల్లడించారు. బాధితుల కోసం 50 అంబులెన్స్‌లు పంపించినట్టు తెలిపారు. మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియాకు ఆమోదం తెలిపిందన్నారు. అనంతపురం, సత్యసాయి జిల్లాలో? విండ్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్టు స్పష్టం చేశారు. ఈనెల 12 నుంచి విద్యాకానుక పంపిణీకి నిర్ణయం. ఈనెల 28 నుంచి అమ్మఒడి పథకం అమలుకు నిర్ణయం. నాడు-నేడు కింద పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నైట్ వాచ్‌మెన్ పోస్టులకు ఆమోదం. జగనన్న ఆణిముత్యాలు పథకం అమలుకు ఆమోదం తెలిపినట్టు వెల్లడించారు. రూ. 5లక్షల లోపు ఆదాయం ఉన్న దేవాలయాలను కమిటీలకు అప్పగింత. ఈ ఆలయాల నిర్వహణ బాధ్యత అర్చకులదే. ఐదేళ్ల పాటు ఈ నిర్ణయం అమలులో ఉంటుంది. పాడి రైతులకు సరైన ధర కల్పించాం. ఇవాళ పాల సేకరణ పెరిగింది. పాల ధర పెరిగింది. అమూల్ రావడం వల్ల పాడి రైతులకు మేలు జరిగింది. ఉద్యోగులందరికీ ఏరియర్స్‌తో 2.73శాతం డీఏకు ఆమోదం తెలిపినట్టు స్పష్టం చేశారు.

## సమయం

### ఆశల పల్లకి

ఆ, క్షణంకై - ఆ, ఒక్క క్షణంకై;
ఈ క్షణాలు - ఈ అన్వేషణ
ఈ ఆరాటం - ఈ ఆర్భాటం
నిండు నూరేళ్ల జీవితం కావాలని
ఆ కాంక్ష - ఆ కాంక్ష - ఆ కాంక్ష
ఎక్కడున్నదో! నా పిట్టా!
ఎక్కడున్నదో ! నా గుట్టా! అని
వేదికి, వేదికి, వేదికి ఎన్నుకున్నా!
వివాహా మహోత్సవం ఏర్పాట్లు చేసుకున్నా! ... ॥ఈ క్షణం॥
బంధు మిత్రులను - ఆడపడ్చులను
ఆహ్వానించుకున్నా!
తోటి పెళ్లి తతంగాలు జరుపుకున్నా!
వేది పండితుతుల శోత్రాలతో,
మంగళ వాయిద్వాలతో,
అక్షింతాల - ఆశీర్వవాదాలతో,
మూడుముళ్లు కట్టా! ... ॥ ఆ క్షణం॥
పసుపుబొత్తుల - బ్రహ్మముడులతో
అగ్నిసాక్షిగా ఉండాలని
- అగ్నిహోమము చుట్టూ;
చిలకట్టు కట్టె చిలక - చిటికిన వ్రేళ్లు పట్టుకొని
ఏడడుగులు నడ్చుకున్నా!
ముత్యాల తలంబ్రాల ముచ్చట్లు జరుపుకొన్నా!
ఆశల పల్లకి ఎక్కి ఊరేగించుకున్నా!
...॥ఆ క్షణం॥

రచయిత
యల్.సిద్ధు

## పంచాంగం


| పంచమి రా. 10.47 | గురువారం |
|---|---|
| శ్రవణం రా. 10.57 వ.ఉ.5.48 వరకు వ.రా.2.40 ల 4.09 | 08-06-2023 |

a **మేషం** : చేతివృత్తుల వారికి అంతంతమాత్రంగానే ఉంటుంది.ఖర్చులు మీ రాబడికి తగినట్లుగానే ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి తగాదాలు కొత్త మలుపు తిరుగుతాయి. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ యత్నం ఫలిస్తుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి సామాన్యం. b **వృషభం** : రావలసిన ధనం అందటంతో తనఖా పెట్టిన వస్తువులు విడిపించుకుంటారు. ఎదుటివారు మీ మాటలను తప్పుగా అర్థం చేసుకుంటారు. గృహంలో ఒక శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. పిల్లలు, ప్రియతములతో కలసి విందులు, వేడుకలలో పాల్గొంటారు. స్త్రీలకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. C **మిథునం** : బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. అనుకోని బకాయిలు వసూలవుతాయి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించండి. d **కర్కాటకం** : వృత్తి, ఉద్యోగాలందు ఉన్న వారికి ఆదాయం బాగుంటుంది. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి. మిత్రుల సహకారంతో కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. బాకీలు వసూలవుతాయి. సంఘంలో మీకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. కుటుంబానికి మనశ్శాంతి లభిస్తుంది. e **సింహం** : ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి. కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో లాభాలు పొందుతారు. పాత సమస్యలు మీకు అనుకూలించగలవు. టెక్నికల్, కంప్యూటర్, ఎలక్ట్రానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. నూతన పరిచయాలు ఏర్పడతాయి. f **కన్య** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అను కూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. g **తుల** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. h **వృశ్చికం** : ఉద్యోగస్తులకు పై అధికారులవల్ల ఒత్తిడి, చికాకులు ఎక్కువవుతాయి. విద్యార్థుల ఆలోచనలు పక్క దారి పట్టేందుకు ఆస్కారం ఉంది. అనవసరపు వివాదాల్లో తలదూర్చి సమస్యలు తెచ్చుకోకండి. స్థిరాస్తికి సంబంధించిన చర్చలు సత్ఫలితాలను ఇవ్వగలవు. ప్రైవేటు సంస్థల్లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం కానవస్తుంది. i **ధనుస్సు** : దంప తుల మధ్య చిన్న చిన్న అభిప్రాయబేధాలు తలెత్తుతాయి. అర్థాంతరంగా ఆపివేసిన పనులను పూర్తి చేస్తారు. ఆత్మీయుల నుంచి శుభాకాంక్షలు అందుకుంటారు. పీచు, నార, ఫోమ్, లెదర్ వ్యాపారస్తులకు మందకొడిగా ఉండును. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. మీ అంతరంగిక విషయాలను గోప్యంగా ఉంచటం మంచిది. j **మకరం** : ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉమ్మడి వ్యాపారులకు ధన నష్టం కలిగే అవకాశం ఉంది. స్థిర చరాస్తుల విషయంలో జాగ్రత్త అవసరం. దంపతుల మధ్య అవగాహనా లోపం. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. లాటరీ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. k **కుంభం** : స్త్రీలకు కాళ్లు, తల, నరాలకు సంబంధించిన చికాకులు అధికంఅవుతాయి. చిట్స్, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటం మంచిది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. L **మీనం** : సహోద్యోగులు, సన్నిహితులతో సమావేశం నిరాశాజనకంగా ముగుస్తుంది. స్త్రీలకు ఆరోగ్యంలో మెలకువ అవసరం. ఇప్పటిదాకా విరోధులుగా ఉన్న వ్యక్తులను సుముఖం చేసుకోగలుగుతారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు.

# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

## సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులకెందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీతవృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీనజాతివాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్యవంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామచంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రితరక్షణ వల్ల లభించినయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తి గలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్నవాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరింపచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవంతుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్నవాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడగడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా -సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ- భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది. వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి. మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమాన మైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసినవాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసేవాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.



# జగనన్నే మా భవిష్యత్తు కు మంచి స్పందన



సంతకవిటి జేసీఎస్ కన్వీనర్ రమేష్ నాయుడుని సత్కరిస్తున్న ఎమ్మెల్సీ తదితరులు

రాజాం (విజయభాను న్యూస్) : ఏప్రిల్ 7 నుంచి 29వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంకు మంచి స్పందన వచ్చిందని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. శనివారం రాజాంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగన్ పేరుతో మెగా పీపుల్స్ సర్వే ప్రారంభించబడిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందులో 7 లక్షల మంది పార్టీ సైనికులు ప్రతి ఇంటిని సంప్రదించి ప్రజల కోసం పిల్లల భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తారనే అంశంపై కోటి 45లక్షల కుటుంబాలును సందర్శించారని తెలిపారు. కోటి పది లక్షల మంది నుంచి పీపుల్స్ సర్వే మిస్ట్ కాల్స్ వచ్చాయని అన్నారు. ఇది జగనన్న ప్రభుత్వానికి ప్రజలు చూపిన చారిత్రాత్మక మద్దతని కొనియాడారు. రాజాం నియోజక వర్గం లో 88775 ఇల్లు ఉండగా అందులో 72953 ఇళ్లను సందర్శిం చగా అందులో 49033 మిస్డ్ కాల్స్ వచ్చాయని తెలిపారు. రాజాం పట్టణంతో పాటు రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల జేసీఎస్ కన్వీనర్లును సత్క రించారు.

ఈ సమావేశంలో...

జడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్ మోహన్ రావు, వైఎస్ఆర్సీపీ కన్వీనర్లు పాల వలస శ్రీనివాసరావు, లావేటి రాజ గోపాల నాయుడు, పొట్నూరు లక్ష్మణరావు, కరణం సుదర్శన రావు, వావిలపల్లి జగన్మోహనరావు, జెడ్పీటీసీ బండి నర్సింహులు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, వంగర ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ, రేగిడి వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు, జేసీఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## కాశీ గంగా పుష్కరాలు పూజలో

# బీజేపి ఎంపీ జీవీఎల్ మైథిలి కేఎన్ఆర్ దంపతులు



గాజువాక (విజయభాను న్యూస్) : వారనాసి కాశీ గంగా పుష్కరాల సందర్భంగా పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి సన్నిధిలో శనివారం జరిగిన ప్రత్యేక పూజలలో పంచామృతాలతో మహా శివునికి అభిషేకం కార్యక్రమంలో బీజేపీ ఎంపి రాజ్యసభ జీవీఎల్ నరసింహారావు మైథిలి దంపతులు వీరితో పాటు గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జ్యోతి దంపతులు ,బీజేపి గాజువాక ఉక్కునగరం మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు నాగేశ్వరరావు రాజశేఖర్ చిరు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ గంగ పుష్కరాలు సందర్భంగ శనివారం సాయంత్రం 5.30 నుండి మానససరోవర్ గాట్ వద్ద ఎంపి జీవీఎల్ నరసింహారావు సారథ్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ,గంగాహారతి, ప్రముఖ ఆత్యాత్మిక గురు బ్రహ్మశ్రీ సామవేద షన్ముక శర్మ ప్రవచనాలు నిర్వహించారు. అనంతరం దేశ ప్రదాని నరేంద్ర మోదీ సొంత పార్లమెంటు నియోజకవర్గం వారణాసి కావడంతో ఎంపి జీవీఎల్ నరసింహారావు చొరవతో తెలుగు భక్తులను ఉద్దేశించి ప్రసంగించారని అన్నారు. కోట్లాది మంది భక్తులు టీవీ ద్వారా వీక్షించారని కేఎన్ఆర్ అన్నారు. శ్రీ కాశీ తెలుగు సమితి నిర్వహణ కమిటీలో తమకు సమన్వయకర్తగా గూటూరు శంకరరావు నాగేశ్వరరావులకు సహసమన్వయ కర్తలుగా అవకాశం కల్పించిన ఎంపి, శ్రీ కాశి తెలుగు సమితి గంగా పుష్కరాల నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షులు జీవీఎల్ నరసింహారావుకు ఈ సందర్భంగ ప్రత్యేఖమైన ధన్యవాదాలు తెలిపారు.

# చివరి దశకు చేరుకున్న పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి క్రికెట్ టోర్నీ

**- సెమిస్ కు చేరిన నాలుగు జట్లు - ఆదివారం రెండు సెమి ఫైనల్ మ్యాచ్ లు**

**- గెలుపొందిన జట్లు ఫైనల్ కు**





అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు : ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు గిరిజనుల ఆరాధ్యదైవం పాడేరు శ్రీ మోద కొండమ్మ తల్లి జాతర ఉత్సవాల సందర్భంగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న 35వ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు చివరి దశకు చేరుకున్నాయి. ఈ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో రాష్ట్ర నలుమూలల నుండి 76 క్రికెట్ జట్లు పాల్గొంటున్నాయి. ఇప్పటికే ఈ టోర్నీలో పోటీలు గత 29రోజులుగా దిగ్విజయంగా కొనసాగింది. ఈ టోర్నమెంట్లో క్వార్టర్స్ ఫైనల్ లో తలపడిన ఎనిమిది జట్లలో నాలుగు జట్లు సెమి ఫైనల్ కు చేరుకున్నాయి. సెమీఫైనల్ మ్యాచ్ లు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో ఈనెల 30న తలపడనున్నాయి. ఆదివారం ఉదయం దుమ్మాపుట్టు, తగరపువలస జట్ల మధ్య తొలి సెమీఫైనల్ మ్యాచ్, సీనియర్ సిటిజన్స్, కేవీఆర్ లాడ్జ్ జట్ల తలపడనున్నాయి. ఈ సెమిస్ లో గెలుపొందిన జట్లు ఫైనల్ పోటీలకు అర్హత సాధిస్తారు. ఈ టోర్నీలో గెలుపొందిన విజేతలకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి విన్నర్, రన్నర్స్ ట్రోఫీలను అందిస్తుండగా, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ శతక బుల్లిబాబు గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా లక్ష రూపాయలు నగదు, రెండో బహుమతిగా ఎస్వీఎం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ కుర్రబోయిన సింహాచలం రూ. 50 వేల రూపాయలు నగదు మూడో బహుమతిగా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తడబారీ సురేష్ కుమార్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ జంపరంగి లిల్లి అందజేస్తున్నారు. ఇవే కాకుండా టోర్నీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జట్లకు, క్రీడాకారులకు షీల్డ్, నగదుఅందజేయనున్నారు. ఈ టోర్నీ దిగ్విజయంగా నిర్వహిస్తున్న వారు.తాంగుల మహేష్, కొంటా దుర్గారావు, అగతంబిటి రాజారావు, దూసురు, సతీష్, పిట్ట నరేష్, మా గ్రౌండ్ బాయ్స్, నాని, దేవదాస్, ప్రసాద్, సూరి, ప్రసాద్, దనియలు.

# చోడవరం నియోజకవర్గంలో అనకాపల్లి ఎంపీ, ప్రభుత్వ విప్పు సుడిగాలి పర్యటన

## - పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



అద్దూరులో సామాజిక భవన నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీ సత్యవతి, ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ



ఎంపీ సత్యవతి విష్ణుమూర్తి దంపతులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీని సత్కరిస్తున్న వైసిపి సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు తదితరులు.

చోడవరం( విజయ భాను న్యూస్)- చోడవరం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు అనకాపల్లి ఎంపీ కాండ్రేగుల వెంకట సత్యవతి, విష్ణుమూర్తి, ప్రభుత్వ విప్, అనకాపల్లి వైసీపీ జిల్లా అధ్యక్షులు, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా బుచ్చయ్యపేట మండలం తో పాటు, చోడవరం మండలంలోని అద్దూరు, గంధవరం, గోవాడ, అంబెరుపురం, వెంకన్నపాలెం తదితర గ్రామాలలో ఎంపీ నిధులతో నిర్మాణం చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు. కాగా అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన ఎంపీ వెంకట సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు, ప్రభుత్వ విప్పు ధర్మ శ్రీ ని ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతూ సత్కరించారు. అద్దూరులో వైసీపీ సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు సాలువ, పూలమాలలు వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్య రావు ,ఎంపీపీ గాడి కాసు, మండల పార్టీ అధ్యక్షులు డివిఆర్, వైస్ ఎంపీపీ లు బుద్ధ గంగరాజు, బి. ఈశ్వరరావు, చందు రాంబాబు, జబర్దస్త్ అర్జున్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ కార్యాలయానికి రెండు ఎకరాలు స్థలం కేటాయింపా...!

**- ఏ అర్హతతో స్థలం కేటాయించారో జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పాలి**

**- ఎంతోమంది ఎమ్మెల్యేలుగా పనిచేసాము కానీ భూ కబ్జా ఎమ్మెల్యేగా భాగ్యలక్ష్మినే చూస్తున్నాం**

**- సాగు చేసే రైతులకు పత్రాలు లేకపోతే ప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది తప్ప కార్యాలయాలకు ధర దత్తం చేయడానికి కాదు**

**- నిర్మాణం నిలుపుదల చేసి భూమిని వెనక్కి తీసుకోకపోతే దశలవారీగా ఉద్యమం ఉధృతం చేస్తాం**

**- కబ్జాకు గురైన రెండు ఎకరాల భూసమస్యను మా అధినేత చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తా - టిడిపి ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**





అల్లూరి జిల్లా.విజయభాను. న్యూస్. పాడేరు.. : వైసిపి కార్యాలయం పేరిట రైతులు సాగు చేస్తున్న రెండు ఎకరాల భూమిని స్థానిక ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కబ్జా చేయడం చాలా విడ్డూరంగా ఉందని పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడేరు మండలం చింతల వీధి పంచాయతీ నడిమీవీధి గ్రామస్తులు కొన్ని సంవత్సరాలుగా సాగు చేస్తున్న సర్వే నంబర్ 151 భూమిని బలవంతకారంగా లాక్కొని వైసిపి పార్టీ కార్యాలయం పేరుట కబ్జా చేయడం ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. ఈ గిరిజన ప్రాంతంలో ఎంతోమంది ఎమ్మెల్యేలుగా పనిచేస్తాం కానీ ఇంతటి భూకబ్జా ఎమ్మెల్యేగా నేను ఎవరిని చూడలేదని ఆమె అన్నారు. ఈ రెండు ఎకరాల భూమిని వైసిపి కార్యాలయానికి ఏ అర్హతతో ఇచ్చారో జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఉందని ఆమె అన్నారు. మొన్నటి వరకు విశాఖపట్నం ఋషికొండనే చూసాం అనుకుంటే ఈ మైదాన ప్రాంతంలో కూడా మినీ ఋషికొండ లాగా గుండు కొట్టేసి ఆక్రమణ చేసి విచ్చలవిడిగా నిర్మాణాలు సాగిస్తున్నారు. ఏ పద్ధతి ప్రకారంగా పార్టీ కార్యాలయాల నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయింపబడుతుందో తన చరిత్రలో ఏనాడు చూడలేదని ఆమె మండిపడ్డారు. గతంలో పని చేసినటువంటి ఎమ్మెల్యేలకు ఎంపీలకు గాను సరైన నివాస గృహాలే లేనప్పటికీ వీరు పదవి కాలం కూడా ముగియకముందే బహుళ అంతస్తులు నిర్మించడమే కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా కబ్జాలు చేస్తూ ఎకరాలు ఎకరాలు కార్యాలయాల పేరిట దగా చేస్తూ ఉంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని ప్రజల పక్షాన నిలబడి నేను సైతం ఉద్యమాలకు ఊపిరి పోసి సమస్య పరిష్కారమాయేంతవరకు దశాల వారీగా ఉద్యమాలు చేపట్టి ఈ దగా కోరు భూ కబ్జాదారుల భరతం పడతానని ఆమె హెచ్చరించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి ఎవరైనా ఇల్లు కట్టుకుంటాము మహాప్రభో అని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాలు అరిగిపోయేలా ప్రదక్షిణాలు చేసిన కన్నెత్తి చూడని అధికారులు రెండు సెంట్లు స్థలం కేటాయించడానికి అనేక రకాల సరతులు నియమా నిబంధనలు పెట్టే అధికారులు నేడు ఏ అధికారంతో వైసిపి పార్టీ కార్యాలయం నిర్మాణానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఈ భూకబ్జాకు కారకులైన ప్రభుత్వ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు సంబంధిత అధికారులందరుపై త్వరలోనే చర్యలు చేపట్టే విధంగా వివరాలు సేకరిస్తున్నామని ఎవరిని ఊరకే విడిచి పెట్టే ప్రసక్తే లేదని ఆమె ధ్వజమెత్తారు. ఈ స్థలం గ్రామానికి చివరలో ఉంది కదా ఎవరు దృష్టి ఇటు వైపు ఉండదని మరల నిర్మాణాలు చేపడితే ఇక్కడ ప్రజలందరితోపాటు నిర్మాణ స్థలానికి చేరుకొని ఉద్యమం ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ భూ సమస్యపై మా అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పై స్థాయిలో కూడా పోరాటం సాగిస్తామని ఆమె అన్నారు. ఆమె వెంట రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ తదితరులున్నారు.

# మే డే సభ ఏర్పాట్లు పరిశీలన



గాజువాక (విజయభాను న్యూస్) : పాత గాజువాక లంక గ్రౌండ్ వద్ద మేడే కార్మిక దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర టిఎన్టియుసి ఆధ్వర్యంలో జరుగుతున్న మేడే సభ ఏర్పాట్లను విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు పాతిశీలించి తగు సూచనలను చేసారు. కార్మికులందరూ పాల్గొని మే డే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. పల్లా వెంట రాష్ట్ర పార్టీ కార్యదర్శి 87వ కార్పొరేటర్ బోండా జగన్, జీవీఎంసీ 67వ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, గాజువాక నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, రాష్ట్ర టి ఎన్ టి సి నాయకులు విల్లా రామ్మోహన్ కుమార్, జిల్లా టి ఎన్ టి యు సి అధ్యక్షులు నక్క లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి, కోరాయి నాగార్జునరావు, స్టీల్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి,జిల్లా టిఎన్టియుసి అధికార ప్రతినిధి గొలగని వెంకన్న, 70వ వార్డు అధ్యక్షులు కోయిలాడి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# రేపు కృష్ణా కాలనీకొండపై ఉన్న దేవాలయంలో స్వామి కళ్యాణ మహోత్సవం

భీమునిపట్నం, విజయబాను న్యూస్ : వైశాఖ శుద్ధ ఏకాదశి పురస్కరించుకుని సోమవారం(మే 1)న భీమిలి,కృష్ణా కాలనీ కొండపై వేంచేసి ఉన్న శ్రీ శ్రీ పద్మావతి గోదా సమేత, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఆరోజు సాయంత్రం 6.30 కు కళ్యాణ మహోత్సవం జరపబడుననీ కృష్ణా కాలనీ ఆలయ సంక్షేమ సంఘం చెప్పారు. కావున భక్తులు విచ్చేసి స్వామివారి కల్యాణమని తిలకించి తరించగలరని వారు కోరారు.

# ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు రేపటి నుండి ప్రత్యేక తరగతులు

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : ఇంటర్ మొదటి,రెండవ సంవత్సరం పరీక్షలు నందు ఫెయిల్అయిన విద్యార్థులు కు భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మే 1 ఉదయం 10 గంటల నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.ఉమారాణి తెలిపారు. విద్యార్థులు అందరూ ఈ ప్రత్యేక తరగతులు కు హాజరయి సద్వినియోగంచేసుకోవాలని ఆమె కోరారు.

# జన ప్రభంజనం చూసి ఓర్వలేక వైసీపీ నేతల విమర్శలు : మాజీ మంత్రి కోండ్రు



రాజాం (విజయభాను న్యూస్) : : అమరావతిలో యుగపురుషుడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు వచ్చిన జన ప్రభంజనం చూసి ఓర్వలేక వైసీపీ నేతలు విమర్శలు చెయ్యడం సిగ్గుచేటని మాజీ మంత్రి మరియు తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఒక ప్రకటనలో అన్నారు,

ఎన్టీఆర్ అసెంబ్లీ, చరిత్రాత్మక ప్రసంగాలతో కూడిన పుస్తకావిష్కరణ మరియు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా శుక్రవారం నాడు అమరావతి వచ్చిన సూపర్ స్టార్ రజనీకాంత్ మాట్లాడుతూ డిజిటల్ వరల్డ్ గురించి, ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగానికి ఉన్న భవిష్యత్ ను పరిచయం చెయ్యడం గర్వించదగ్గ విషయం అని ప్రపంచ దేశాల్లో ఐటీ ఉద్యోగాలు చేసుకుంటూ దిక్సూచిగా రోల్ మోడల్ చంద్రబాబు అని సూపర్ స్టార్ రజనీకాంత్ అంటే

రజనీకాంత్ కు అవగాహన లేకుండా మాట్లాడారని మంత్రి రోజా పిచ్చాపాటి వ్యాఖ్యలు చెయ్యటం హాస్యాస్పదంగా ఉందని కోండ్రు అన్నారు,దేశంలోనే మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కోట్లమంది అభిమానులు మరియు రాజకీయ పరిజ్ఞానం ఉన్న రజనీకాంత్ మరియు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ను

వైసీపీ నేతలు మరియు మంత్రి అంబటి రాంబాబు విమర్శలు చెయ్యడం వాళ్ళ నీచ సంస్కృతికి వదిలేస్తున్నామన్నారు,సుదీర్ఘ రాజకీయ అనుభవంతో రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు ను విమర్శించే అర్హత హక్కు వైసీపీ నేతలకు లేదని కోండ్రు అన్నారు,చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయాల్లో అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ,చంద్రబాబు చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, విద్యుత్ సంస్కరణలు దేశానికి నూతన మార్గ నిర్దేశనం చెయ్యటమే కాకుండా,చంద్రబాబు నోట ముందుగా వచ్చిన సంపద సృష్టి అన్నపదం రాజకీయ నేతలనే కాదు ఆర్థికవేత్తలను,పారిశ్రామికవేత్తలను సైతం ఆకర్షించిందని కోండ్రు అన్నారు,

సమర్థవంతమైన ఆర్థిక విధానాలే నిజాయితీగల రాజకీయాలకు బాటలు అని నమ్మి, ఆర్థిక సంస్కరణల ద్వారా నిరూపించి చూపిన మొదటి ఆర్థిక రాజకీయవేత్త చంద్రబాబు అని మాజీ మంత్రి కోండ్రు అన్నారు,

# దివీస్ లో ముగిసిన భద్రతా మహోత్సవాలు



భీమునిపట్నం : విజయబాను న్యూస్ : కర్మాగారంలో పనిచేసే ప్రతీ కార్మికుడి భద్రతకు చర్యలు తీసుకోవడం సాధారణంగా అన్ని యాజమాన్యాలు చేస్తాయని కానీ ప్రతి కార్మికుడి కి భద్రతపై అవగాహన కలిగించను అసాధారణ పరిస్థితులు ఏర్పడినప్పుడు తీసుకోవలసిన చర్యలు మరియు విపత్తులే జరగకుండా అనుక్షణం అప్రమత్తత కలిగి ఉండేలా చేయడం దివిస్ యాజమాన్యం లాంటి నిబద్ధత కలిగిన యాజమాన్యాలు మాత్రమే చేస్తాయని కర్మాగార శాఖ డైరెక్టర్ డి చంద్రశేఖర్ వర్మ అన్నారు గత నెల రోజులుగా దివిస్ లో జరిగిన భద్రత మాసో ఉత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ భద్రత ఉత్సవాలను నిర్వహించడమే కాకుండా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో భద్రత వ్యవస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు కర్మాగారంలోని ప్రతి విభాగం నుండి కార్మికులను ప్రోత్సహిస్తూ వివిధ రకాలైన పోటీలను నిర్వహించడం ముఖ్యంగా కర్మాగారంలో పనిచేసే మహిళ ఉద్యోగులను సైతం భద్రత సంబంధిత విషయాలలో భాగస్వాములను చేయడం అభినందనీయమని అన్నారు. దివిస్ కర్మాగారాల భద్రత పై ప్రచురించిన కరపత్రంను చంద్రశేఖర్ వర్మ మదుసూ ధన రావు లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి శివ శంకర్ రెడ్డి, దివిస్ ఉపాధ్యక్షులు ఎస్ దేవేంద్ర రావు ఎస్ వి రమణ జనరల్ మేనేజర్లు కె.సుబ్బారావు,వై ఎస్ కోటేశ్వర రావు ఎం ఎస్ ఎన్ రావు, భద్రత విభాగపు అధికారులు చంద్ర శేఖర్, ఐ ఎల్ ప్రసాద్ ఉదయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 74వ వార్డులో "స్వచ్ఛ్ సర్వేక్షణ్'




గాజువాక (విజయభాను న్యూస్) : పరిశుద్ధమైన, ఆరోగ్యవంతమైన భారత్ ను ఆవిష్కరించాలన్న మహాత్ముని కలను నిజం చేయవలసిన భాధ్యత అందరిపై వుందని 74వ వార్డు కార్పొరేటర్, జిల్లా వైస్సార్ సీపీ సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి అన్నారు. జీవీఎంసీ గాజువాక జోనల్ కమిషనర్ సింహాచలం ఆధ్వర్యంలో 74 వ వార్డు పరిధి దయాల్ నగర్ లో శనివారం నిర్వహించిన స్వచ్ సర్వేక్షణ్ కార్యక్రమంలో తిప్పల వంశీ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని పారిశుధ్య కార్మికలకు పనిముట్లను, స్థానికలకు తడి పొడి చెత్త బకెట్లను,గుడ్డ సంచులను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెత్తను వీధుల్లో వేయకుండా జాగ్రత్త పడడమే కాకుండా ఇతరులు కూడా చెత్త వేయకుండా చూడాలని ఆయన కోరారు. తడి పొడి చెత్తలను వేరు వేరు చేసి జీవీఎంసీ సిబ్బందికి అందచేయాలనీ కోరారు. స్వచ్ సర్వేక్షణ్ ద్వారా ప్రజల్లో ఒక బాధ్యతాయుత ధోరణిని అలవరచడం జరిగిం దిన్నారు. అదేవిదంగా ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడం అందరి భాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాచలం. ఏ ఎం హెచ్ ఓ కిరణ్ కుమార్,ఏ.ఈ వెంకటరావు,సానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహారావు,వార్డు అధ్యక్షులు ఎన్ వై నాయుడు,బొడ్డి గోవిందా,వెంపడ ప్రసాద్,దుర్గారెడ్డి, లోకేష్,ప్రసాదు,శికు రమణ,మండల గోవిందా,గురుసు రామలక్ష్మి,నర్సీపట్నం నాయుడు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ షిరిడి సాయి ఆలయ వార్షికోత్సవం



గాజువాక (విజయభాను న్యూస్) : పాతనగరం బైరాగి మఠంలో సౌత్ షిరిడి సాయిబాబా మందిర 25వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా బాబావారికి పంచామృత అభిషేకములు ప్రత్యేక పూజలు మంగళధ్వని వేద మంత్రాలతో ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. సన్నిధిలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా 2000 మందికి (నారాయణ సేవ) అన్న ప్రసాద వితరణ నిర్వహించారు . కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు జి నూకేశ్వరరావు, కార్యదర్శి సిహెచ్ కృష్ణమూర్తి , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎమ్ వి రాజశేఖర్, డివి బాలాజీ కుమార్, ఎస్ సోమరాజు అధిక సంఖ్యలో భక్తులు స్థానికులు పాల్గొన్నారు.

# మే డే కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొనాలి



ములగాడ (విజయభాను న్యూస్) : హిందూస్థాన్ షిప్ యార్డ్ టి ఎన్ టి యూ సి ఆధ్వర్యంలో పరిశ్రమ ముఖ ద్వారం వద్ద ప్ల కార్డుల ప్రదర్శన శనివారం జరిగింది.

మే ఒకటి న రాష్ట్ర టి ఎన్ టి యూ సి ఆధ్వర్యంలో జరిగే మే డే ఉత్సవాలు గాజువాక లంక గ్రౌండ్ లో జరగనున్న కారణం గా షిప్ యార్డ్ యావత్ కార్మికులు పాల్గొనేలా షిప్ యార్డ్ టి ఎన్ టి యూ సి అధ్యక్షులు రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి రమేష్ గారు పిలుపు నిచ్చారు.

# లీడ్స్ కనెక్ట్, ఇక్రిశాట్ అవగాహన ఒప్పందం

## – వ్యవసాయంలో స్థిరమైన వృద్ధే లక్ష్యం

విశాఖపట్నం : వ్యవసాయ అంతరాలను తొలగించడం, ఉత్పత్తులకు సరైన మార్కెట్లు కల్పించడం, ఫిన్టెక్ మద్దతు అందించడమే లక్ష్యంగా లీడ్స్ కనెక్ట్ సర్వీసెస్, అగ్రిబిజినెస్ అండ్ ఇన్నోవేషన్ ప్లాట్‌ఫారమ్ ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది సెమీ-ఎరిడ్ ట్రాపిక్స్ (ఏఐపీ-ఇక్రిశాట్) తో ఎంవోయు చేసుకున్నాయి. హైదరాబాదులోని ఇక్రిశాట్లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో లీడ్స్ కనెక్ట్ సర్వీసెస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నవనీత్ రవికర్ మాట్లాడుతూ రైతు ఉత్పత్తి సంస్థలకు (ఎఫ్పీవో) మార్కెటింగ్ వ్యూహాలపై అవగాహన కల్పించామన్నారు.

ఇక్రిశాట్లోని గ్లోబల్ రీసెర్చ్ ప్రోగ్రామ్ ఎనేబుల్ సిస్టమ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కు డైరెక్టర్‌గా మార్చి 2022లో చేరిన ఘనా పౌరుడైన విక్టర్ అఫారి సెఫాతో అవగాహన ఒప్పందంపై సంతకం చేశామన్నారు. మిరప, పప్పులు, పసుపు విలువ గొలుసుపై ఇప్పటికే పని చేస్తున్న లీడ్స్ కనెక్ట్, ఈ ఎంవోయూ వ్యవసాయ-విలువ గొలుసులోని అగాధాలను మూసివేయడానికి లీడ్స్ కనెక్ట్ సర్వీసెస్‌తో సహకరించడానికి సీబీబీవో, ఎఫ్పీవో లు (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్) పాన్ ఇండియా కోసం కొత్త మార్గాలను మరింత తెరుస్తుందన్నారు. రైతుల అవసరాలు, వారి ఉత్పత్తులకు మంచి ధరను అందించడం ద్వారా సంఘాలను బలోపేతం చేయడం ఆర్థిక వృద్ధిని ప్రేరేపించడం ముఖ్యమన్నారు. ఇక్రిశాట్తో ఈ సహకారం ఆఫ్రికాలో వ్యవసాయ సమాజ అభ్యున్నతి కోసం పని చేసే సామర్థ్యాన్ని అన్‌లాక్ చేస్తుందని తెలిపారు.

# శిష్టకరణ మెరిట్ విద్యార్థుల స్కాలర్‌షిప్ జాబితా విడుదల



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : శిష్టకరణ ఫౌండేషన్ ప్రతీ ఏటా టెన్త్ మరియు ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధిస్తున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్లను ప్రదానం చేస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన 50 మంది విద్యార్థులకు మే 7వ తేదీన విశాఖపట్నంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఉపకార వేతనాలు ప్రధానం చేసే జాబితాను శనివారం ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం సంక్షేమ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమహంతి నాగమణి విడుదల చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని శిష్టకరణాలకు చెందిన విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్‌లను ప్రధానం చేస్తారు. గత ఏడాది పదవ తరగతి విద్యార్థులకు ఈ ఏడాది ఇంటర్మీడియట్ విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేస్తున్నట్లు శిష్టకరణం ఫౌండేషన్ అధ్యక్షులు మానాపురం సురేష్ కుమార్ తెలియజేశారు. ఈ మేరకు మెరిట్ విద్యార్థుల జాబితాను శిష్టకరణం కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమహంతి నాగమణికి అందజేశారు.

# ఘనంగా హెచ్ ఎస్ ఎల్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం వి రమణ మూర్తి కు సన్మానం



ములగాడ (విజయభాను న్యూస్ ): హిందూస్తాన్ షిప్ యార్డ్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం వి రమణ మూర్తి ఉద్యోగ విరమణ చెందడం తో. శనివారం యూనియన్ ఆఫీస్ లో షిప్ యార్డ్ కార్మికులు ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్బంగా యూనియన్ అధ్యక్షులు చంటిబాబు, గౌరవ అధ్యక్షులు రమణమూర్తి మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శి యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమం లో యాజమాన్యం తో రాజీలేకుండ పోరాడి కార్మికుల మన్ననలు పొందారని తెలియజేస్తూ భవిష్యత్ లో కూడా కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసి ఉద్యోగ విరమణ చెందిన ప్రధాన కార్యదర్శి రమణమూర్తి సూచనలు, సలహాలు తీసుకుంటూ భవిష్యత్ లో షిప్ యార్డ్ కార్మికుల కు మరింత మేలు జరిగేలా కృషి చేస్తామని తెలియజేసారు. ప్రధాన కార్యదర్శి రమణమూర్తి మాట్లాడుతూ భవిష్యత్ లో షిప్ యార్డ్ కార్మిక వర్గానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు కార్యకర్తలు, షిప్ యార్డ్ యావత్ కార్మికవర్గం పాల్గొన్నారు

# పాడేరు లో చలివేంద్రం ఏర్పాటు చేసిన

## పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి..



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. : పాడేరు.. వేసవిలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి శనివారం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా చలివేంద్రం ప్రారంభించారు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రం ప్రజలు దాహర్తిని తీర్చడానికి ఎంతో దొహధపడుతుందని ఆమె తెలిపారు ఈ సందర్బంగా వేసవి పూర్తయేంత వరకు చలి వేంద్రం కొనసాగుతుందని ఆమె తెలిపారుఈ సందర్బంగా మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, ఏఎంసీ ఛైర్మన్ కూతంగి సూరిబాబు, డి ఏ ఏ సి ఛైర్మన్ మినుములు సరస్వతి, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, జిల్లా పంచాయితీ రాజ్ విభాగ వైసీపీ అధ్యక్షులు గబ్బాడ చిట్టిబాబు, ఎక్స్ ఎంపీపీ సీదరి మంగ్లన్న దొర, ఏఎంసీ సభ్యులు లకే సత్యవతి, స్థానిక.సర్పంచ్ కుర్రబోయిన సన్నిబాబు ఎంపీటీసీ సల్ల చిట్టెమ్మ, ఫాస్టర్ మోద బాబురావు,సర్పంచ్ వంతాల సీతమ్మ,నింగ మూర్తి డి ఏ ఏ సి ఈ సభ్యులు మినుముల కన్నా పాత్రుడు, కన్వీనర్లు నాగేంద్ర, నరేష్ సోషల్ మీడియా అల్లాడ నగేష్ తదితరులు పాల్గొన్నారు..

# క్రీడలలో విశాఖకు మంచి గుర్తింపు తేవాలి

## – మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** క్రీడలలో విశాఖ విద్యార్థులు మన నగరానికి మరింత పేరు తీసుకురావాలని, జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయంగా కూడా పతకాలు తేవాలని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు ఉత్సవాలలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. బుధవారం ఆమె స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ, పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ, ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 98 వార్డు లలో 363 శిక్షణా కేంద్రాలు నిర్వహించగా సుమారు 10వేల మంది పిల్లలు వివిధ అంశాలలో శిక్షణ పొందారన్నారు. చదువుతో పాటు క్రీడలలోనూ పిల్లలు రాణించాలనే సదుద్దేశ్యంతో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించడం ఆమె తెలిపారు. క్రీడల్లో రాణిస్తే ఉద్యోగావకాశాలూ లభిస్తాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని మేయర్ తెలిపారు. త్వరలో మరిన్ని స్టేడియాల నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ కరోనా కారణంగా మూడేళ్లపాటు నిల్చిపోయిన సమ్మర్ క్యాంపులు ఇకపై కొనసాగించడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. పిల్లలకు ఆహ్లాదంతో పాటు శారీరక ధృడత్వం మిగిల్చే క్రీడల్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. అంతేకాకుండా స్వర్ణభారతి స్టేడియానికొచ్చిన పిల్లల్ని శిక్షణా శిబిరాల వినియోగంపై ఆరా తీస్తూ ఏదో ఒక శిక్షణలో ప్రావీణ్యం పొంది విశాఖ నగరానికి, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విశాఖ నగరంలో క్రీడల కొరకు మరిన్ని స్పోర్ట్స్ ఆడిటోరియంలు అభివృద్ధి చేస్తామన్నారు. తదుపరి నగర పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పిల్లలు తమకు నచ్చిన క్రీడాంశాలలో ప్రావీణ్యం పొందాలని ఆకాంక్షించారు. ఏపీలో క్రీడలలో పతకాలు సాధించే వారి సంఖ్య అధికం కావాలన్నారు. స్వర్ణభారతి ఇండోర్ స్టేడియానికి వచ్చిన విద్యార్థుల్ని ఆయన అభినందించారు. ప్లకార్డులు పట్టుకుని వారంతా మార్చ్ ఫాస్ట్ చేయగా పోలీస్ కమిషనర్ సంతోషించారు. అనంతరం వక్తల చేతుల మీదుగా విజేతలు సర్టిఫికెట్లతో పాటు, పతకాలు కూడా అందించారు. అంతేకాకుండా పిల్లలు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం వేదిక పైన ఉన్న పలువురు క్రీడలపై తమ సందేశాలను అందించారు.





# అంబేద్కర్ చైర్ ప్రగతిపై నివేదిక సమర్పణ

## ఏయూ అంబేద్కర్ చైర్ కార్యక్రమాలపై అంబేద్కర్ ఫౌండేషన్ అధికారుల హర్షం



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం, అంబేద్కర్ చైర్ నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదికను కేంద్ర సామాజిక శాఖ మంత్రి, అంబేద్కర్ ఫౌండేషన్‌లకు ఏయూ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.జేమ్స్ స్టీఫెన్, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌లు సమర్పించారు. న్యూఢిల్లీలో జరిగిన సమీక్ష సమావేశంలో ఏయూలోని అంబేద్కర్ చైర్ సాధించిన ప్రగతిపై సమగ్ర నివేదికను సమర్పించారు. అంబేద్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ వికాస్ త్రివేది, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్స్ ఇంచార్జ్ సుధీర్ హిల్యాన్‌లకు నివేదిక ప్రతులను ఈ రోజు అంద జేశారు. ఏయూ అంబేద్కర్ చైర్ తరపున ఇప్పటి వరకు 12 పబ్లికేషన్స్, మూడు పేటెంట్‌లు గ్రాంట్ కావడం, ఇండియన్ పేటెంట్ జర్నల్స్‌లో ఆరు పేటెంట్ పబ్లికేషన్స్ కావడం, మూడు రీసెర్చ్ ఆర్టికల్స్‌ని స్కోపస్ ఇండెక్స్ జర్నల్స్‌లో ప్రచురించినట్లు అంబేద్కర్ ఫౌండేషన్ ఉన్నతాధికారులకు వివరించారు. సాంకేతి కతను, సామాజిక అవసరాలకు అనుసం ధానం చేస్తూ, అంబేద్కర్ ఆలోచనలను సాకారం చేస్తున్న విధానం వివరించారు. కేంద్ర సామాజిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నారాయణ స్వామి అద్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏయూ కేంద్రం పనితీరు. ప్రగతిని వివరించారు. అదే విధంగా కేంద్రం నుంచి నిర్వహించిన 15 వైవిధ్యమైన కార్యక్రమా లను మంత్రికి స్వయంగా వివరించారు. డిజిటల్ ఇండియాను ఉపయుక్తంగా నిలుపుకుంటూ 'రూరల్ డెవలప్‌మెంట్ త్రూ డిజిటల్ ఎంపవర్‌మెంట్' అశంపై నిర్వహించిన కార్యక్రమాలను ప్రత్యేకంగా వివరించారు. ఏయూలోని అంబేద్కర్ చైర్ చేస్తున్న పరిశోధన, సమాజ అనుసంధాన కార్యక్రమాల పట్ల కేంద్ర మంత్రి అంబేద్కర్ ఫౌండేషన్ అధికారులు అమితమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సైతం ఇదేవిధమైన ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తది తరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో మాజీ ఎమ్మెల్యే పంచకర్ల




తిరుమల /తిరుపతి (విజయభాను న్యూస్): తిరుమల శ్రీవారిని బుధవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం వైకాపా జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు దంపతులు ప్రత్యేకంగా దర్శించుకున్నారు. శ్రీ వారిని దర్శించుకోవడం మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక చింతనకు మంచి మార్గమని పంచకర్ల పేర్కొన్నారు.

# ఓవల్ పిచ్ స్పిన్‌కు అనుకూలం

ఓవల్ : "డబ్ల్యూటీసీ ఫైనల్‌ను ఓవల్‌లో ఆడుతున్నందుకు భారత్ ఆనందంగా ఉండి ఉంటుంది. ఎందుకంటే మ్యాచ్ సాగేకొద్దీ ఓవల్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. "డబ్ల్యూటీసీ ఫైనల్‌ను ఓవల్‌లో ఆడుతున్నందుకు భారత్ ఆనందంగా ఉండి ఉంటుంది. ఎందుకంటే మ్యాచ్ సాగేకొద్దీ ఓవల్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. వారు తమ వంతు పాత్ర పోషిస్తారు. ఓవల్ భారత్‌కు కలిసొచ్చిన వేదిక. 2021లో ఇక్కడ ఇంగ్లాండ్‌ను చిత్తు చేసిన మధుర అనుభవం కూడా టీమ్ఇండియాకు ఉంది. ఆస్ట్రేలియా సమతూకంగా ఉంది. సీనియర్లతో పాటు కుర్రాళ్లతో నిండి ఉంది. పూర్తి స్థాయి జట్టు ఉన్నా లేకపోయినా.. కంగారూలు ఎప్పుడూ చివరి వరకు పోరాడతారు"

# రాతపూర్వక హామీ.. ఓ మెట్టుదిగిన రెజ్లర్లు



ఢిల్లీ: రెజ్లర్ల నిరసనలో.. కేంద్రంతో రెజ్లర్ల చర్చల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ బ్రిజ్ భూషణ్‌ను ఎలాగైనా ఆ సీటు నుంచి దించే ఉద్దేశంతో నిరసనలు కొనసాగిస్తున్న రెజ్లర్లు.. కేంద్రం నుంచి లభించిన హామీతో ఓ మెట్టు దిగారు. జూన్ 15వ తేదీ దాకా ఆందోళనలను చేపట్టబోమని, అప్పటివరకు తమ నిరసన ప్రదర్శనలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కేంద్రం నుంచి రాతపూర్వక హామీ లభించినందువల్లే తాము ఈ నిర్ణయానికి వచ్చినట్లు బజరంగ్ పూనియా మీడియాకు వెల్లడించారు. బుధవారం కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌తో ఐదు గంటల పాటు రెజ్లర్లు భేటీ అయ్యారు. బ్రిజ్‌పై వచ్చిన ఆరోపణలపై జూన్ 15వ తేదీలోపు విచారణ పూర్తి చేయిస్తామని ఈ సందర్భంగా ఆయన రెజ్లర్లకు స్పష్టమైన రాతపూర్వక హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని బజరంగ్ పూనియా బయటకు వచ్చాక మీడియాకు తెలిపాడు. మంత్రి చెప్పిన తేదీ వరకు నిరసనలను ఆపేస్తామని, అప్పటికీ ఎలాంటి పురోగతి కనిపించకపోతే మాత్రం నిరసనలను ఉధృతం చేస్తామని పూనియా మీడియా ద్వారా తెలిపాడు. అలాగే కేంద్రంతో రెజ్లర్లు ఓ ఒప్పందానికి వచ్చారని, మైనర్ బాధితురాలు కూడా తన ఫిర్యాదును వెనక్కి తీసుకుందంటూ వస్తున్న కథనాలను పూనియా తోసిపుచ్చాడు. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే.. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామే తప్ప.. వెనక్కి తగ్గబోమని ప్రకటించాడు. మరోవైపు రెజ్లింగ్ ఫెడరేషన్ ఎన్నికలను స్వతంత్రగా నిర్వహించాలని, బ్రిజ్ కుటుంబ సభ్యులెవరూ అందులో పాల్గొనకుండా చూడాలని కేంద్రాన్ని రెజ్లర్లు కోరినట్లు తెలుస్తోంది. వీటితో పాటు తమపై పెట్టిన కేసులను సైతం వెనక్కి తీసుకోవాలని మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను వాళ్లు కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

# తేజ ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ సృష్టికర్తకు గీతం డాక్టరేట్

## వాణి శ్రీ కి డిలిట్. జూన్ 10న గీతం స్నాతకోత్సవంలో అందజేత



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** ఈ నెల 10వ తేదీన జరగనున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 14వ స్నాతకోత్సవంలో తేజ ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ సృష్టికర్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కోటా హరినారాయణకు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ (డాక్టర్ ఆఫ్ సైన్స్) అందజేయనున్నట్లు విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తెలిపారు. అలాగే ప్రముఖ తెలుగు సినీనటి వాణిశ్రీ కి డిలిట్ గౌరవ డాక్టరేట్‌ను అందిస్తున్నట్లు వారు ప్రకటించారు. గీతం స్నాతకోత్సవాన్నికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) కార్యదర్శి డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగిస్తారని వారు పేర్కొన్నారు. గీతం విశాఖ ప్రాంగణం నుంచి ఇంజ నీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, నర్సింగ్, మేనేజ్‌మెంట్, సైన్స్, సామాజిక శాస్త్రాలను 2023-23 విద్యా సంవత్సరంలో పూర్తి చేసిన విద్యార్థులు, పరిశోధక విద్యార్థులకు స్నాతకోత్తర పట్టాలను, ప్రతిభ గల విద్యార్థులకు బంగారు పతకాలను అందజేస్తామన్నారు.



డాక్టర్ కోటా హరినారాయణ: ఒడిస్సా రాష్ట్రానికి చెందిన డాక్టర్ కోటా హరినారాయణ వైమానిక రంగంలో నిపుణులుగా పేరుపొందారు. భారత రక్షణ పరిశోధన సంస్థ(డిఆర్‌డిఒ) లో వివిధ స్థాయిలలో పనిచేసిన హరినారాయణ తేజా ఎయిర్‌క్రాఫ్ట్ రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషించారు. డిఆర్‌డిఒ నుంచి టెక్నాలజీ లీడర్ షిఫ్ అవార్డుతో పాటు నేషనల్ ఎయిరో నాటిక్స్ అవార్డు, ఆర్యభట్ట అవార్డు, డాక్టర్ వై.నాయుడమ్మ వంటి అవార్డులతో పాటు భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ అందు కున్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా పనిచేయడంతో పాటు ఐఐటిల పాలక మండలిలో సేవలు అందించారు.

వాణిశ్రీ: తెలుగు చలన చిత్ర రంగంలో నాలుగు దశాబ్దాలకు పైగా కథానాయిక పాత్రలతో పాటు తన నవరస నటనతో తెలుగు వారి అభినందనలను అందుకున్న వాణిశ్రీ తమిళ, కన్నడ చిత్రాలతో ప్రజలకు చేరువఅయ్యారు. నంది అవార్డుతో పాటు తమిళనాడు ప్రభుత్వ అవార్డులను, ఫిలింఫేర్ అవార్డులను పలు గౌరవ పురస్కారాలను స్వీకరించారు.

# నల్ల రిబ్బన్లతో బరిలోకి దిగిన టీమిండియా, ఆసీస్ ఆటగాళ్లు

ఓవల్ : టీమిండియా, ఆస్ట్రేలియా మధ్య ప్రతిష్టాత్మక డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ బుధవారం ఓవల్ వేదికగా మొదలైంది. టాస్ గెలిచిన టీమిండియా ఫీల్డింగ్ ఎంచుకుంది. అయితే మ్యాచ్ ప్రారంభానికి ముందు జాతీయాలపాన సందర్భంగా టీమిండియా, ఆస్ట్రేలియా ఆటగాళ్లు నల్లరిబ్బన్లతో కనిపించారు. ఇటీవలే ఒడిశాలోని బాలేశ్వర్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. రైలు ప్రమాదంలో మతి చెందిన వారికి నివాళి అర్పిస్తూ టీమిండియా, ఆస్ట్రేలియా ఆటగాళ్ల నల్ల రిబ్బన్లు ధరించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడుతూ.. ఒడిశా రైలు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉందని.. బీసీసీఐ కూడా ఒడిశా ప్రమాద బాధితులకు సహాయం చేసే పనిలో ఉందని పేర్కొన్నాడు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com